Regd No. H 92

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

Estd 1926 A. P.

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

సంపుటి 17 సంచిక 344 • హైదరాబాదు 29—12—1964 మంగళవారం • 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	"	14-00
3 నెలలకు	"	7-00
విడిగా పి	7	పైసలు
ఆదివారం సంచిక	10	"

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

10 4/2

కలకత్తాలోని ఇండోనీషియా కాన్సులేట్ మూసివేత

కలకత్తా, డిసెం. 28

కలకత్తాలోని తమ కాన్సులేట్ కార్యాలయాన్ని మూసివేయడానికి ఇండోనీషియా ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికారికంగా ఈ రాత్రి తెలిసింది. ఇందుకు పొదుపు కారణాలు పేర్కొనబడుతున్నాయి. డిసెంబరు 31 నుండి ఈ నిర్ణయం అమల్లోకి తేబడుతుందట. ఇక్కడ కాన్సుల్‌గా పనిచేస్తున్న అధికారిని ఇండోనీషియా రాజధాని జకార్తాకు తిరిగి చేస్తున్నారట.

దేశానికి తిండిపెట్టే గ్రామప్రాంతాలకు సేవచేయకూడదా?

దేశాహార కొరతదృష్టితోనే రాష్ట్రాభివృద్ధి పథకాలు

రానున్న రెండు ప్రణాళికలలో సర్వతోముఖాభివృద్ధి సాధనకు రాష్ట్రప్రభుత్వ సంకల్పం

వనపర్తి బహిరంగ సభలో ముఖ్యమంత్రి ఉద్ఘాటన

(గోలకొండపత్రిక ప్రత్యేకవిలేఖరి)

వనపర్తి, డిసెం 28

వ్యవసాయిక దేశమైనా ఆహార కొరత నెదుర్కొంటున్న మన దేశాహార కొరతను తీర్చుకొని, సర్వతోముఖాభివృద్ధిని సాధించుటకై మన ప్రణాళికలు దోహదపడ్డాయని. రానున్న రెండు ప్రణాళికల్లో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని నదీజలాలను వినియోగంలోకి తెచ్చుటకు ప్రభుత్వం సంకల్పించిందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ఈ నెల 28వ యీదట బహిరంగసభలో కూట్లాడుచు ఉద్ఘాటించారు.

రానున్న రెండు ప్రణాళికలకాలములో గత 16 సంవత్సరాల్లో చేసిన కృత్యాలని కాకోలెట్ల అధికవ్యయంచేసి ప్రణాళికల ద్వారా పేదరికాన్ని పారద్రోలి అన్నిరంగాల అభివృద్ధికి ప్రభుత్వము సంకల్పించిందని, ప్రజలు సమైక్యతతో దీ కార్యక్రమధారులై ప్రభుత్వ పనులకు దోహదం చేయాలని ముఖ్యమంత్రి కోరారు.

గత దశాబ్దిలో ఆంధ్రప్రదేశ్‌లో 55000వేల గ్రామాలకే విద్యుచ్ఛక్తి విస్తరించుట జరిగింది. ఇంకా అన్ని గ్రామాలకు విస్తరించు అవకాశం ప్రభుత్వానికున్నా విద్యుచ్ఛక్తి చానలింత లేదని, విద్యుచ్ఛక్తిని అధికంగా ఉత్పత్తి చేయుటకు శ్రీశైలం, కొత్తగూడెం రామగుండం ప్రాజెక్టులు ప్రోత్సహించబడ్డాయని. వీటిని వీలైనంతత్వరలో పూర్తిచేయుటకు కృషిజరుగుచున్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.

నీకింధాబాద్ కేంద్రముగా రైల్వే మండలాన్ని యేర్పాటు చేయుటకు కేంద్రప్రభుత్వంచేసిన నిర్ణయం మిక్కిలి హర్షదాయకం. ఒక పరిశ్రమరంగంలో తప్ప కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వానికి యెంతో మేలొనగూర్చిందని ముఖ్యమంత్రి తెలిపారు.

ప్రజారంగంలో పనిచేయువారు కాంక్షించేది ప్రళయకమక భావాచేయు పనులను అభినందిస్తూ ప్రోత్సాహములుగజేయాలని కష్టపడి పనిచేయు అధికారులను గూడ అదే విధముగా ప్రోత్సాహించాలని మంత్రిగారు.

ఈ సంవత్సరం అనుకోని రీతిగా వరదలువచ్చి విపరీత నష్టాన్ని కలుగజేశాయి. వనపర్తి తాలూకా మిక్కిలి నష్టపడినందుకు అధిక మొత్తాలను తీటాయించామని, తెగిపోయిన జలాధారాల పునరుద్ధరణకు రోడ్లు, భవనాలనిర్మాణానికి రెండు ఇంజనీరింగు ప్రత్యేక డివిజన్‌లు యేర్పాటు చేయబడినాయని ముఖ్యమంత్రి వెల్లడించారు.

వరదల వల్ల నేలకాక పంటచేలకు కొత్తరోగాలవలన గూడ విపరీత నష్టం కలిగింది ఎన్ని కొత్తమందులు కనిపెడుతూంటే అన్ని కొత్తరోగాలు తలెత్తుతున్నాయి. అయినా నిరోధానికి కృషి జరుగుచున్నది కీటకాలచే, వరదలచే పంటనష్టమైన రైతులకు ప్యాడీ మిక్చర్ అప్పులు, కిస్తుమాఫీ యివ్వబడును. ఇసుక మేటలు వేసిన భూములు సశివృద్ధి పరచుటకు సబ్సిడీ, తక్కావీ రూపంలో అప్పులు ఇవ్వబడును. సాగుయోగ్యం కానట్టి భూములు రైతులకు పేరేభూములు కేటాయించి వాటి అభివృద్ధికయి సబ్సిడీ, అప్పురూపంలో ధన సహాయం చేయబడును. అవసరమైన చోట తకావీ, బకాయిలు వసూలు వాయిదా వేయబడును. ఉపకరణములైన అధికారులను కోరుట జరిగిందని ముఖ్యమంత్రి అన్నారు.

వనపర్తి తాలూకాలో తెగిపోయిన జలాధారాలను యీ సంవత్సరమే పూర్తిచేస్తామని యువకులైన యింజనీర్లు విశ్వాసంచూపుట యెంతయు హర్షదాయకమని. వరదల్లో చిక్కిన రోగులు, ప్రజలను రక్షించిన టెక్నిక్ విద్యార్థులు, తదితరులు మిక్కిలి అభినందనీయులని ముఖ్యమంత్రి చెప్పారు. కాని వరదల సమయములో కిలో 1-75పైసలకమ్మజూపిన వ్యాపారులు తంతవ్యులు కారవ్వారు.

అంతకుముందు స్థానిక ఎం.ఎల్.ఏ. శ్రీమతి కుమిదినీదేవి స్వాగతము చెప్పింది. సమితి అధ్యక్షుడు టి.సి.సి. అధ్యక్షుడు, సర్పంచ్ సన్మానపత్రాలు నందజేశారు. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె.కె. రెడ్డి బహిరంగ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ కె ముత్యాల్ రెడ్డి ధన్యవాదాలు అర్పించారు పలుసంస్థల తరపున ముఖ్యమంత్రికి పూలమాలలర్పించబడినాయి. సభానంతరం పాఠశాలల విద్యార్థులు వినోద ప్రదర్శనలిచ్చారు.

బహిరంగ సమావేశంలో పాల్గొనుటకు ముందు ముఖ్యమంత్రి జిల్లా అధికార, అనధికార ప్రముఖులతో కూడి వరదలకు గురియైన ప్రాంతాలను సందర్శించారు. ఉన్నతాధికారులతో రహస్య సమావేశం గూడ జరిపి తీసుకోదగు సహాయతా చర్యలను గూర్చి చర్చించారు.

మరునాడు ఉదయం 8-30 గంటలకు ముఖ్యమంత్రి కొల్లాపూర్ తాలూకా పర్యటనకు వెళ్ళారు.



నగరంలో మూడుదినాలు ప్రదర్శనలిచ్చిన రష్యా సాంస్కృతిక ప్రతినిధివర్గం కార్యక్రమాల్లో 28 న రవీంద్ర భారతిలో రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ప్రసంగించారు. సమావేశములో బృందనాయకురాలు శ్రీమతి కజంత్సేవా ప్రసంగించింది ఈ బృందం ప్రదర్శనల్లో ప్రఖ్యాతమైన హంసనృత్యము, జానపదనృత్యము కృష్ణానదీతీరపు నృత్యాలు కూడా ఇందు చూడవచ్చు.

పట్టణాల్లో పదేళ్ల పాటు రేషనింగ్

ఐ.ఎన్.టి.యు.సి. కార్యవర్గం ప్రతిపాదన: 14 తీర్మానాల ఆమోదం

హైదరాబాద్, డిసెం 28

ఈనాడు దేశంలో అత్యవసర వస్తువుల ధరలన్నీ విపరీతముగా పెరిగిపోతున్న పరిస్థితిని ఎదుర్కోవడానికిగాను పట్టణాల్లో పదేళ్ళపాటు రేషనింగ్‌ను ప్రవేశపెట్టాలని సూచిస్తూ ఐ.ఎన్.టి.యు.సి. కార్యవర్గం ఆరుగంటల సుదీర్ఘ చర్చల అనంతరం 15వ మహాసభలో ప్రవేశపెట్టడానికి తీర్మానమొకటి ఆమోదించింది. 1955 దిబూగఢ్ సమావేశంలోనే ఐ.ఎన్.టి.యు.సి. మునుపు ఈ సూచనచేసిఉంది.

ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షుడు శ్రీ కాశీనాథ్‌పాండే అధ్యక్షత వహించారు. ప్రత్యేకాహ్వానితులుగా ఆంధ్రప్రదేశ్ కార్మిక మంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి హాజరయ్యారు. నేడు కార్యవర్గం ఆమోదించిన 14 తీర్మానాలు రేపు విషయనిర్ణయ సభ ముందుంచుతారు.

ప్రధాని నెహ్రూ, సి.డి. అంబేద్కర్ మున్నగు నాయకుల మృతికి దురదిల్లుతూ సంతాప తీర్మానాలు కాని, చదవడ్డాయి.

ధనుష్కోటి ఉప్పెన ప్రభావ మూడ బాధితులకు పాసుతాపం వెల్లడిస్తూ మరో తీర్మానం చేశారు. ఇండియా-సిలోన్ ఒప్పందం ద్వారా భారతదేశానికి తిరిగివచ్చే సిలోన్ భారతీయులకు కాఫీ, టీ తోటల్లో ఉపాధి కల్పించాలని ఒక తీర్మానములో సూచించబడింది.

దేశంలో వ్యవసాయ విధానము పూర్తిగా మార్చవలెనని ఐ.ఎన్.టి.యు.సి. కార్యవర్గం మరో తీర్మానములో వ్యవసాయ అధునాతనీకరణను కోరింది.

నాల్గో ప్రణాళికలో కార్మిక విధానాలను గురించిన ముసాయిదా తీర్మానంపై కూడా నేడు సుదీర్ఘ చర్చలు జరిగాయి. తక్షణ ఫలితాలిచ్చే స్వల్పకాలిక పథకాల్ని చేపట్టాలనీ, వ్యవసాయం అధికోత్పత్తి పథకాలకు ప్రాధాన్యం ఉండాలనీ, ఉపాధికల్పన దృష్టి కార్మిక విధానానికి ప్రాతిపదికగా ఉండాలనీ ఈ సందర్భముగా ఐ.ఎన్.టి.యు.సి. కార్యవర్గం సూచించింది. ఇప్పటికీ ఇంకా వేతన నిర్ణాయక సంఘాలు నియమింపబడని పరిశ్రమలకు తక్షణం ఆ సంఘాల్ని నియమించాలనీ, కార్మిక గృహ వసతిపట్ల కార్మిక ఉపాధి భద్రతపట్ల జాగ్రత్త వహించే ఏర్పాట్లు జరగాలనీ, పట్టణ పారిశ్రామిక కేంద్రాల్లో స్థలంరేటు మితిమీరిపోకుండా ఒక స్థాయి లో మించకుండా చేయాలనీ కూడా ఐ.ఎన్.టి.యు.సి. కార్యవర్గం తీర్మానించింది.

.....

ఇండియా అణుబాంబును తయారుచేయాలి

దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రకటన

చండీగర్, డిసెం 28

అఖిలభారత జనసంఘ ప్రధాన కార్యదర్శి దీనదయాళ్ ఉపాధ్యాయ ఇక్కడ ప్రతికా ప్రతినిధులతో మాట్లాడుతూ చైనా దురాక్రమణ దృష్ట్యా ఇండియా అణుబాంబును తయారు చేయడం రాజకీయ అవసరమేకాదు సైనిక అవసరంగాకూడా మారినదని అన్నారు.

మనం అణుబాంబును తయారు చేయడంలో ఆర్థిక లేక సైనిక కారణాలు అడ్డుకారాదని మనం స్వతంత్రముగా ఉండాలనుకుంటే ఆర్థికభారాన్ని వహించడం తప్పనిసరిఅని పేర్కొన్నారు శ్రీ ఉపాధ్యాయ. చైనా-పాకిస్తాన్‌ల దురాక్రమణ ధోరణి దృష్ట్యా భారతదేశం సైనికంగా పటిష్టము కావాలన్నారు వీరు.

చైనా, పాక్ ప్రమాదాన్ని ధైర్యంతో ఎదుర్కోవాలి

పంజాబ్ ప్రజలకు స్వరణ్ సింగ్ విజ్ఞప్తి

అమృత్‌సర్, డిసెం 28

చయినా, పాకిస్తాన్ వల్ల వాటిల్లనున్న ప్రమాదాన్ని ధైర్యంతో, కృతనిశ్చయంతో ఎదుర్కోవాలని విదేశీ వ్యవహారాలమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నిన్న ఇక్కడ పంజాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పాకిస్తాన్, చయినాతో పంజాబ్ సరిహద్దులు కలిసివున్నందున, దేశ రక్షణ బాధ్యత ఆ రాష్ట్రప్రజలపై అధికముగా ఉందనీ, అందుకు ప్రభుత్వము ఈ రాష్ట్రాన్ని పటిష్టవంతంగా చేయడానికి పూనుకుంటుందని శ్రీ స్వరణ్ సింగు చెప్పారు.

పెరుగుతున్న ధరలు, అహారకొరత బ్రహ్మాండమైన సమస్యలనీ. వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆయన అన్నారు.

కార్పొరేషన్‌పై జప్తు వారంటు

4.5లక్షలు అమ్మకంపన్ను బకాయ సందర్భంగా: మేయర్ కృషివల్ల రివెన్యూమంత్రి స్టే ఉత్తర్వు

హైదరాబాద్, డిసెం 28

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నడిపిన చౌకధరల దుకాణాల ద్వారా జరిగిన అమ్మకాలకు గాను వాణిజ్య పన్నుల శాఖకు కార్పొరేషన్ బకాయపడిన 4 న్నర లక్షల రూపాయల అమ్మకం పన్ను వసూలు నిమిత్తం రాష్ట్రరెవెన్యూ అధికారులు, కార్పొరేషన్‌పై జప్తువారంటుతేగా మేయర్ శ్రీ శ్యామారావు కమిషనరు శ్రీ అజిత్‌సింగ్ వె రివెన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డిని కలిసి స్టే ఉత్తరువును తెచ్చుకున్నారు. ఈ బకాయ వివాదం పరిష్కారంఅయ్యేవరకు ఈ స్టే ఉత్తర్వు అమలో ఉంటుంది

నేడు జరిగిన మునిసిపల్ కార్పొరేషన్ సమావేశంలో ఎస్-ఎస్-పి-నాయకుడు శ్రీ దేవేంద్రపురిగోస్వామి చేసిన ప్రశ్నకు జవాబిస్తూ మేయర్ శ్రీ శ్యామారావు ఈ విషయం వెల్లడించారు. స్థాయీ సంఘ అధ్యక్షుడు శ్రీ రామారావు డోకే తెచ్చిన ఒక తీర్మానం సందర్భంగా ఈ వ్యవహారం వెలికివచ్చింది. కార్పొరేషన్‌కు తెలుపకుండా ఈ వ్యవహారమంతా దాచి ఉంచినందుకు ప్రతిపక్షాలవారు విమర్శించారు. రివెన్యూ అధికారులు వారంటుతెచ్చే దాకా అసలు బకాయలు ఎందుకుకట్టలేదని శ్రీ గోస్వామి ప్రశ్నించారు.

ఎలాగో స్టే ఉత్తర్వు లభించింది కావున వివరాలన్నీ చర్చించుటకవకాశ లేదని శ్రీ శ్యామారావు అన్నారు. దానిపై వాగ్వివాదం చెలరేగింది. కాంగ్రెసు సభ్యుడు సయ్యద్ రహమతుల్లా, సత్యనారాయణలు ఈ పరిస్థితికి చవుకధరల దుకాణాలను అజమాయిషీ చేసినఅధికారే కారణమన్నారు. దానిపై అడిషనల్ కమిషనర్ శ్రీ ధర్మరాజ్ మాధుర్ పాత్ర తైసెన్సింగ్ ఆఫీసర్ శ్రీ కపూర్‌ను పరిస్థితులు వివరించవలసిందిగా కోరారు. శ్రీ గోస్వామి అభ్యంతరం తెలిపి ఇప్పటి లైసెన్సింగు ఆఫీసర్ శ్రీ రంగనాయకులే ఆ బాధ్యత నిర్వహించాలన్నారు శ్రీ రంగనాయకులు పూర్తి వివరాలు చెప్పజాలనందున ఈపరి కార్పొరేషన్ సమావేశంలో ఈ వ్యవహారపు పూర్తి వివరాల్ని సమర్పించవలసిందిగా మేయర్ శ్రీ రంగనాయకుల్ని ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వము కోరికపైనే కార్పొరేషన్ ధాన్యం వ్యాపార నిర్వహణలో తోడ్పడేందుకు చవుక ధరల దుకాణాలు నడిపింది కనుకను, పైగా ఈనిర్వహణలో 2 లక్షలు నష్టం వచ్చి ఉన్నందునను అమ్మకంపన్ను మినహాయింపును కోరుతూ ప్రభుత్వానికి వినతి పత్రం కూడా.

నీకింధాబాద్ మార్కెట్ల అభివృద్ధికై కార్పొరేషన్ బ్యాంకుల నుండి ఋణసేకరణజరపాలన్న స్థాయీసంఘ తీర్మానాన్ని కార్పొరేషన్ నేడామోదించింది. ఈ సందర్భంగా కొందరు నీకింధాబాద్ స్వతంత్రసభ్యులు, ప్రతిపక్షసభ్యులు కొందరు వాకౌటు జరిపారు

డాక్టర్లకు ముఖ్యమంత్రి ప్రశ్న

నాగరాష్ట్ర శాంతి బృందం రద్దుకై డిమాండు

రోగులపట్ల ప్రజలపట్ల కరుణతో మర్యాదగా ప్రవర్తించాల్సిందిగా హితవు

హిందూ మహాసభ కార్యవర్గం తీర్మానాలు

భోపాల్, డిసెం 28

కెనరెండ్ మైకేల్ స్కాట్, శ్రీ జయప్రకాశ్ నారాయణలతో కూడిన నాగరాష్ట్ర శాంతిబృందాన్ని తక్షణము రద్దుచేయాలని అఖిలభారత హిందూమహాసభ కార్యవర్గం ఇక్కడ జరిపిన మూడుదినాల సమావేశము సందర్భముగా కావించిన ఒక తీర్మానములో కేంద్రప్రభుత్వానికి సూచించింది. నాగరాష్ట్ర వ్యవహారాల్ని విదేశాంగశాఖ కాక హోంశాఖ అధీనములో ఉంచాలనికూడా కోరబడింది.

ఆఫ్రికా, సిలోన్, పెస్టిండీస్, బర్మాల్లో నివసిస్తున్న భారతీయుల ప్రయోజనాల్ని భారత ప్రభుత్వము కాపాడజాలనందుకు విమర్శిస్తూ మరో తీర్మానం చేశారు. ప్రభుత్వం భారత రక్షణ నిబంధనల్ని రాజకీయ ప్రజాస్వామిక ఉద్యమాల దమనానికి వాడుకున్నదనికూడా ఆరోపించబడింది.

ధనుష్కోటి మృతుల కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ హిందూ మహాసభ కార్యవర్గం తీర్మానించింది కూడా.

—

జనవరి 1వ తేదీ ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు

హైదరాబాద్, డిసెం 28

1965 జనవరి మొదటి తేదీ శుక్రవారము రాష్ట్ర ప్రభుత్వ సెలవుదినముగా ప్రకటించబడింది. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ కంట్రోలులో నడిచే పరిశ్రమలు ఈ నాడు సెలవును పరిగణిస్తాయి.

పట్టణాల్లో పదేళ్ల పాటు రేషనింగ్

ఐ.ఎన్.టి.యు.సి. కార్యవర్గం ప్రతిపాదన: 14 తీర్మానాల ఆమోదం

హైదరాబాద్, డిసెం 28

ఈనాడు దేశంలో అత్యవసర వస్తువుల ధరలన్నీ విపరీతముగా పెరిగిపోతున్న పరిస్థితిని ఎదుర్కోవడానికిగాను పట్టణాల్లో పదేళ్ళపాటు రేషనింగ్‌ను ప్రవేశపెట్టాలని సూచిస్తూ ఐ.ఎన్.టి.యు.సి. కార్యవర్గం ఆరుగంటల సుదీర్ఘ చర్చల అనంతరం 15వ మహాసభలో ప్రవేశపెట్టడానికి తీర్మానమొకటి ఆమోదించింది. 1955 దిబూగఢ్ సమావేశంలోనే ఐ.ఎన్.టి.యు.సి. మునుపు ఈ సూచనచేసిఉంది.

ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షుడు శ్రీ కాశీనాథ్‌పాండే అధ్యక్షత వహించారు. ప్రత్యేకాహ్వానితులుగా ఆంధ్రప్రదేశ్ కార్మిక మంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి హాజరయ్యారు. నేడు కార్యవర్గం ఆమోదించిన 14 తీర్మానాలు రేపు విషయనిర్ణయ సభ ముందుంచుతారు.

ప్రధాని నెహ్రూ, సి.డి. అంబేద్కర్ మున్నగు నాయకుల మృతికి దురదిల్లుతూ సంతాప తీర్మానాలు కాని, చదవడ్డాయి.

ధనుష్కోటి ఉప్పెన ప్రభావ మూడ బాధితులకు పాసుతాపం వెల్లడిస్తూ మరో తీర్మానం చేశారు. ఇండియా-సిలోన్ ఒప్పందం ద్వారా భారతదేశానికి తిరిగివచ్చే సిలోన్ భారతీయులకు కాఫీ, టీ తోటల్లో ఉపాధి కల్పించాలని ఒక తీర్మానములో సూచించబడింది.

దేశంలో వ్యవసాయ విధానము పూర్తిగా మార్చవెంచాలని ఐ.ఎన్.టి.యు.సి. కార్యవర్గం మరో తీర్మానములో వ్యవసాయ అధునాతనీకరణను కోరింది.

నాల్గో ప్రణాళికలో కార్మిక విధానాలను గురించిన ముసాయిదా తీర్మానంపై కూడా నేడు సుదీర్ఘ చర్చలు జరిగాయి. తక్షణ ఫలితాలిచ్చే స్వల్పకాలిక పథకాల్ని చేపట్టాలనీ, వ్యవసాయం అధికోత్పత్తి పథకాలకు ప్రాధాన్యం ఉండాలనీ, ఉపాధికల్పన దృష్టి కార్మిక విధానానికి ప్రాతిపదికగా ఉండాలనీ ఈ సందర్భముగా ఐ.ఎన్.టి.యు.సి. కార్యవర్గం సూచించింది. ఇప్పటికీ ఇంకా వేతన నిర్ణాయక సంఘాలు నియమింపబడని పరిశ్రమలకు తక్షణం ఆ సంఘాల్ని నియమించాలనీ, కార్మిక గృహ వసతిపట్ల కార్మిక ఉపాధి భద్రతపట్ల జాగ్రత్త వహించే ఏర్పాట్లు జరగాలనీ, పట్టణ పారిశ్రామిక కేంద్రాల్లో స్థలంరేటు మితిమీరిపోకుండా ఒక స్థాయి లో మించకుండా చేయాలనీ కూడా ఐ.ఎన్.టి.యు.సి. కార్యవర్గం తీర్మానించింది.

.....

ఇండియా అణుబాంబును తయారుచేయాలి

దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రకటన

చండీగర్, డిసెం 28

అఖిలభారత జనసంఘ ప్రధాన కార్యదర్శి దీనదయాళ్ ఉపాధ్యాయ ఇక్కడ ప్రతికా ప్రతినిధులతో మాట్లాడుతూ చైనా దురాక్రమణ దృష్ట్యా ఇండియా అణుబాంబును తయారు చేయడం రాజకీయ అవసరమేకాదు సైనిక అవసరంగాకూడా మారినదని అన్నారు.

మనం అణుబాంబును తయారు చేయడంలో ఆర్థిక లేక సైనిక కారణాలు అడ్డుకారాదని మనం స్వతంత్రముగా ఉండాలనుకుంటే ఆర్థికభారాన్ని వహించడం తప్పనిసరిఅని పేర్కొన్నారు శ్రీ ఉపాధ్యాయ. చైనా-పాకిస్తాన్‌ల దురాక్రమణ ధోరణి దృష్ట్యా భారతదేశం సైనికంగా పటిష్టము కావాలన్నారు వీరు.

ధనుష్కోటి ఉప్పెనలో అంతుతేలని ఘోరకలి

శిథిలాలుగామారినపుణ్యక్షేత్రం 'అంతాపోయింది' అని టి.టి.కె: అంచనాలకందని నష్టం

మదురై, డిసెం 28

గత బుధవారంనాడు ఉప్పెన పాలయిన ధనుష్కోటి, రామేశ్వరం క్షేత్రాల ప్రాంతాలను విమానంలో పరిశీలించివచ్చిన కేంద్రార్థిక మంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి "ధనుష్కోటి పూర్తిగా పోయింది, రామేశ్వరం చేరుకోడానికి ఇప్పుడు మార్గం లేదు. ఇంతవరకూ ఎందరు మరణించిందీ ఎవరికీ అర్థంకావడము లేదు. అరలక్షకుపైగా జనాభా 50 వేలు. బ్రతికిఉన్నవారిని రక్షించుకోవడమే మనం చేయగలపని" అని పరిస్థితి తీవ్రతను వెల్లడించారు.

ఈ వైద్య సమ్మేళనానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డా॥ ఎ.పి. మిశ్రా అధ్యక్షత వహించారు.

సాధారణంగా డాక్టర్లు గ్రామాలలో పనిచేయడానికి నిరాకరిస్తున్నారనీ, ఈ విషయములో వారు మనసు మార్చుకొని సేవాభావంతో ముందుకు రావాలనీ ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు జాతికి తిండిపెట్టే గ్రామ ప్రాంతాలకు సేవచేయడం డాక్టర్లకుమాత్రం ధర్మం కాదా అని ఆయన ప్రశ్నించారు. ప్రజల పన్నుల ధనంతోనే శాము కొలువులు చేసే ఆసుపత్రులు నిర్వహించబడుతున్నాయన్న గమనికతో రోగులపట్ల ప్రజలపట్ల కరుణతో మర్యాదతో ప్రవర్తించాల్సిందిగా కూడా ఆయన డాక్టర్లకు కోరారు.

దేశంలో జనాభా పెరుగుదలను నిరోధించాల్సిన అవశ్యకత వాయన ప్రస్తావించారు.

దేశానికి సేవచేయడానికి ఉపయుక్తము కావలసిన వైద్య కళాశాలలు లాభసాటి పారిశ్రామిక సంస్థలవలె వ్యవహరిస్తున్నప్పుడు ప్రభుత్వంచూస్తూ ఊరుకోజాలదనీ కాబట్టి వైద్య కళాశాలల్ని ప్రభుత్వం చేపట్ట దలచిందనీ ముఖ్యమంత్రి స్పష్టపరిచారు. 40 వేలు 50 వేలు పెట్టి సీటు సంపాదించుకోడం ప్రతివారికీ సాధ్యమా? ప్రభుత్వ నిర్ణయానికి యిదే కారణమని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటైన మెడికలు ఎగ్జిక్యూటివ్‌కు రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్ ప్రారంభోత్సవము జరిపారు. పార్మస్యూటికలు పరిశ్రమ పరిశోధనకు ప్రాధాన్యమిచ్చి కెంపొందించాలనీ మందుల ధరలు తగ్గించాలనీ త్వరలోనే సంపూర్ణ సౌకర్యాలతో ఒక మందుల పరిశీలన కేంద్రాన్ని రాష్ట్రం ఏర్పాటు చేయనున్నదని శ్రీ శివరామ ప్రసాద్ వివరించారు.

మీరు బలహీనత కల్గి యున్నారా!

బలము ఉత్సాహము యౌవనము పొందుటకు గానీ, స్త్రీ పురుష సంబంధరహస్య సుఖ సంకట వ్యాధుల నివారణ కొరకు గానీ మీరు స్వయంగా వెంటనే డా॥ రాజ్‌పుత్ (గవర్నమెంట్ రిజిష్టర్డు)గారిని వేళలు ఉ॥ 8-00 గం. నుంచి రా॥తి 8-00 గం. వరకు సంప్రదించండి.

జగజీత్ డిస్పెన్సరీ

న్యూ ఆగాపురరోడ్,
నాంపల్లి, హైదరాబాద్.

వస్త్రాలపై కంట్రోలు వచ్చే మార్చి వరకు యధాతథం

న్యూఢిల్లీ, డిసెంబరు 28

కంట్రోలు వస్త్రాల నిర్ణీత ధరలు ఎట్టి మార్పు లేకుండా 1965 ఫిబ్రవరి 28 వరకు కొనసాగాలని కేంద్ర నిర్ణయించినట్లు కేంద్ర వాణిజ్యశాఖ ప్రతినిధి ఒకరు వెల్లడించారు ఈ కంట్రోలుంచిన రకాలు పెంచడముకూడా జరుగదు.

దోవతులు, చీరెలు, లాంగుక్లాత్, పర్టింగులపై ఉత్పత్తిధరల కంట్రోలు అక్టోబరు 20న ప్రారంభమైంది, డిల్ మీద కంట్రోలు డిసెంబరు 1న మొదలైంది. ఈరకాలు కొన్నాళ్ళు పోతే గాని విరివిగా మార్కెటులోకి రావడం జరుగదనీ ఈమధ్య వత్తిధరలు పెరిగిన మాట వాస్తవమనీ వాణిజ్యశాఖ ప్రతినిధి అన్నారు.

ఐ. ఎన్. టి. యు. సి. సభ్యత్వం పెరుగుదల

హైదరాబాద్, డిసెం 28

దేశంలో ఐ-ఎన్-టి-యు-సి-సభ్యత్వం చాలామేరకు పెరిగినదని ప్రస్తుతం 17,78,744 మంది సభ్యులు ఉండగా, అఖిల భారత కార్మిక సంఘములో 10,78,000, హింద్ మజ్దూరు సభలో 5,86,000 మంది ఉన్నారు.

దేశంలో ఐ-ఎన్-టి-యు-సి ప్రధాన కార్మిక సంఘం అన్నది విద్వి దాదాశం.

ఐ-ఎన్-టి-యు-సి- 15 వ వార్షిక సమావేశం డిసెంబరు 30 వ తేదీన ప్రారంభించబడుతున్నది.

ఇండోనీషియా బోట్లపై కాల్పులు

కౌలాలంపూర్, డిసెం 28

ఇక్కడికి నూరుమైళ్ళ దూరంలో గల మౌర్ వద్ద సముద్రంలో కాస్పించిన రెండు ఇండోనీషియన్ బోట్లపై మలేసియా పోలీసు గతరాత్రి కాల్పులు జరిపింది.

గత అక్టోబరులోగూడా ఇండోనీషియా గెరిల్లా సైనికులు మౌర్ ప్రాంతంలోనే దిగారు.

కార్పొరేషన్ పరిపాలనా సంస్కరణ

రెండు కమిటీల ప్రభుత్వం ఏర్పరచాలని శ్రీ గోస్వామి ప్రతిపాదన

హైదరాబాద్, డిసెం 28

మున్సిపల్ కార్పొరేషన్‌లోని సంయుక్త పోలిటిక్సు పార్టీ నాయకుడు దేవేంద్రపూరిగోస్వామి ఒక ప్రకటనలో కార్పొరేషన్ యొక్క ఆర్థిక మరియు పరిపాలనా వ్యవహారాల పరిశీలనకు ప్రభుత్వము రెండు కమిటీల నియమించాలని కోరారు.

కలకత్తా, బొంబాయి కార్పొరేషనుల వ్యవహారాల పరిశీలనకు ఈ విధముగా రెండు కమిటీలు వేయబడినాయని వీరు తెలిపారు. పౌర వ్యవహారాలపై ప్రజాభిప్రాయాన్ని గ్రహించడానికి పీపుల్స్ ఫోరమ్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని వీరన్నారు.

కోరుట్ల చేనేత సహకార సంఘం

కోరుట్ల డిసెం 28

కోరుట్ల 16వ సాధారణ వార్షిక మహాసభ ఇటీవల జరిగి ఈ దిగువ సభ్యులు కార్యవర్గమునకు ఎన్నికైనట్లుగా ఎన్నుకోబడినారు.

యెక్కలదేవి లక్ష్మణ హరిదాసు అధ్యక్షులు. ఆడెపు లింగమూర్తి ఉపాధ్యక్షులు, నల్లయెతిరాజం కార్యదర్శి, పోతని రాజయ్య కోశాధికారి, సలహా సభ్యులు:- అంబల్ల రాజారాం గంగుల భూమయ్య .. చిరుమల్ల యెల్లయ్య .. రేగుట పాయన్న .. ఆడెపు నడ్పి గంగారాం బాలెచిన్న కరాణ, పిసు రాజయ్య.

చాంద్రమానోక్తి సంవత్సర మార్గశిర బహుళ పంచమి సా 4-25
విశాఖ తె 6-18 ఉ వ 9-55
మొ:11-41వరకు మధ్యమ పంచమి
(శాలివాహన శకము: 8-10-1886)
29-12-1964 మంగళవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

29—12—1964
మంగళవారము

ఇంగ్లీషుభాష- సమైక్యతాశక్తి

—×—

మూడు నాలుగు రోజుల క్రిందట కటక్‌లో జరిగిన అఖిల భారత వంగ సాహిత్య సమ్మేళనములో అధ్యక్షోపన్యాసమిచ్చుచు పశ్చిమ బెంగాల్ శాసనమండలి అధ్యక్షుడు శ్రీ సునీతికుమార్ చటర్జీ ప్రస్తుతము దేశములో భాషా విషయకముగా కొనసాగుచున్న వివాదాన్ని తీవ్రముగా ఖండించినారు; ప్రత్యేకించి హిందీ దురభిమానుల ప్రవర్తనను శ్రీ సునీతికుమార్ చటర్జీగారుచాల గట్టిగా విమర్శించినారు. అఖిల భారత వంగ సాహిత్య సమ్మేళనము అధ్యక్షస్థానమునుండి శ్రీ సునీతి కుమార్ చటర్జీగారు నేటి భాషాసమస్యను గురించి చెప్పిన మాటలు చాల ముఖ్యమైనవి; భాషా సమస్యతో సంబంధము గలవారందరును పశ్చిమ బెంగాల్ శాసనమండలి అధ్యక్షుడు శ్రీ చటర్జీ వెల్లడించిన అభిప్రాయాలను జాగ్రత్తగా గమనించవలసియుండును. శ్రీ సునీతి కుమార్ చటర్జీ రాజకీయాలే జీవనోపాధిగా గలిగిన వారు కారు; భాషావేత్తగా, విద్యావేత్తగా, విజ్ఞానిగా ఆయన అంతర్జాతీయ ప్రఖ్యాతి వహించినారు. అందువలన నేడు మన జాతీయ రంగములో అధికమైన అలజడిని కలిగించుచున్న భాషా సమస్యమీద శ్రీ సునీతికుమార్ చటర్జీ ప్రకటించిన అభిప్రాయాలకు సముచితమైన విలువనీయకతప్పదు.

ఈనాటి భాషాసమస్య సహజముగా ఉత్పన్నమైనది కాదని, దీనిని కొందరు కృత్రిమముగా లేవదీయడము జరిగినదని శ్రీ చటర్జీ అభిప్రాయపడినారు. బెంగాలీ సాహిత్యసమ్మేళనములో మాదుచు శ్రీచటర్జీచెప్పినట్లు అనవసరమైన యీసమస్య వలన ముఖ్యమైనయితర జాతీయ సమస్యలపట్ల మనము శ్రద్ధ వహించలేక పోతున్నాము; కొంతవరకు జాతీయ ప్రాధాన్యముకలిగిన యితరసమస్యలను మరచిపోవడము గూడ జరుగుచున్నది. భాషావిషయములో యింతకు ముందెన్నడును దేశములో యిటువంటి అర్థరహితమైన, ఆత్మహత్యా సదృశమైన ప్రవర్తన కనుపించలేదని శ్రీ చటర్జీ ఆందోళన వ్యక్త ముచేసినారు, ఈప్రవర్తనకు ముఖ్య కారణము హిందీవాదుల దురభిమానమని చెప్పకతప్పదు. శ్రీ చటర్జీ వ్యాఖ్యానించినట్లు మనియార్డర్ ఫారమ్‌మీద హిందీని ప్రచురించినంత మాత్రాన దేశసమైక్యత సమకూరజాలదు; యిందువలన హిందీ భాషా ప్రచారముగూడా జరుగదు.

ఇంగ్లీషును పూర్తిగా తొలగించవలెనని కొందరు చేయుచున్న వాదనను శ్రీ సునీతి కుమార్ చటర్జీ తీవ్రముగా వ్యతిరేకించినారు, హిందీభాషావాదులనుసంతృప్తిపరచడానికి ఇంగ్లీషు స్థానములో హిందీని ప్రవేశపెట్టినచో జాతీయ సమైక్యతకు విఘాతము కలుగగలదని కూడ శ్రీ చటర్జీ హెచ్చరించినారు. విదేశాలలో పుట్టినవనుకారణముతో రైల్వేను, తంతి తపాలా సౌకర్యాలను, విద్యుచ్ఛక్తి నిమన దేశమునుండి తొలగించివేయలేనట్లే ఇంగ్లీషును గూడాతరిమివేయలేమని, ఇంగ్లీషు యిప్పటికి మనదేశములో గణనీయమైన సంఖ్యాకులకు మాతృభాషగా నున్నదని శ్రీ సునీతికుమార్ చటర్జీ స్పష్టముచేసినారు. శ్రీ సునీతికుమార్ చటర్జీ సూచించినట్లు జాతీయ సమైక్యత దృష్ట్యా ఇంగ్లీషును నిరవధికముగా కొనసాగించడమేగాక హిందీభాషా ప్రాంతములో ఒక దక్షిణాది భాషను నిర్బంధముగా బోధించవలసియుండును. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ పరీక్షలు యందు హిందీ మాతృభాషగా గలవారికిమరొక దక్షిణాదిభాష యందు పరీక్ష పెట్టినచో బాగుండగలదని మనరాష్ట్ర గవర్నర్ శ్రీ భానుప్రకాశ్‌గారు సూచించినారు. ఈసూచన మిక్కిలి సమంజసముగానున్నది. హిందీ భాష ప్రచారముతోపాటు కేంద్ర ప్రభుత్వము దక్షిణాదిభాషలను, తదితర భారతీయభాషలనుహిందీ ప్రాంతములో ప్రచారముచేయడానికి పూనుకొనగలదని విశ్వసించుచున్నాము.

—

రోజూ మూడుగాలన్ల పాలుఇచ్చే ఆవు

లండన్, డిసెం 28

"ఆర్ వాల్డువోస్ 11 అనే ఆవు పాలు ఇవ్వడంలో కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పినది. తెల్పజాతి ఆవు ఇది. సంవత్సరం మొత్తంమీద 2,02,991 పౌండ్లపాలు ఇచ్చినది- కిందటి సంవత్సరం ప్రపంచ రికార్డు కంటే ఇది 20పౌండ్లు ఎక్కువ ఇప్పటికీ రోజూ 3 గాలన్ల పాలు ఇస్తున్నది. సర్ హెరాల్డు సామ్యూల్‌కు చెందిన ఆవు ఇది. ససెక్స్‌లోని వారి బర్స్‌గోవ్ క్షేత్రములో ఉన్నది.

ఐక్యరాజ్య సమితి సభ్యరాజ్యాలమధ్య ఐక్యత

బర్మా విదేశాంగమంత్రి ఉధిహాన్ విజ్ఞప్తి

రంగూన్, డిసెంబరు 28

ప్రపంచ సంస్థ అగు ఐక్యరాజ్యసమితిని సజీవముగా ఉంచడానికి ప్రపంచ శాంతిని అభివృద్ధిని సాధించడానికి దీని సభ్యరాజ్యాలు విభేదాలమానాలని బర్మావిదేశాంగమంత్రి ఉధిహాన్ విజ్ఞప్తి చేశారు. ఐక్యరాజ్య సమితి బలముగా ఉంటేనే ప్రపంచ వ్యవహారాలలో అది సమర్థంగా తన పాత్రను నిర్వహించ గలుగుతుందని తెలిపారు.

ఉధిహాన్ సమితి జనరల్ అసెంబ్లీ 19వ సమావేశములో పాల్గొని న్యూయార్కునుండి తిరిగి వచ్చారు. ప్రపంచ సంస్థ క్లిష్టతలను ఎదుర్కొంటున్నదని ముప్పుందు సమితి తన కార్యకలాపాల యథా ప్రకారము కొనసాగించే స్థితిలోగూడా ఉండలేకపోవచ్చని ఉధిహాన్ అన్నారు. సమితి నిబంధనావళిలోని 19వ ఆర్టికల్‌ను అమలు పరచే విషయము ఇంకా తేల్చబడలేదన్నారు.

—

హైదరాబాదు ఆర్.యమ్.ఎస్.లో వినోద కార్యక్రమం

హైదరాబాద్, డిసెం 28

ఆర్. యమ్ ఎస్. సూపరింటెండెంటు హెచ్.ఆర్.ఓ. హైదరాబాదు రిక్రియేషను క్లబ్‌వారి ఆధ్వర్యమున జరిగిన ఆర్.యమ్.ఎస్. కళాశాలదం వారి వినోద కార్యక్రమమునకు శ్రీ జి. రామలింగం, అసిస్టెంటు సూపరింటెండెంటు అధ్యక్షత వహించారు శ్రీ ఎస్.పి. నిగంపోస్టల్ ఆంధ్రా సర్కిలు వెల్‌ఫేరు ఆఫీసరు ముఖ్య అతిథిగా కార్యక్రమములో పాల్గొన్నారు.

సెక్రటరీ తమ రిపోర్టును సభికులకు చదివి వినిపించారు. తదుపరి కళాశాల వర్గపు సభ్యులు వినోదకార్యక్రమమును ఆయ్యవదంగా జరిపి అసిస్టెంటు సెక్రటరీ అభినందనలతోను, జాతీయ గీతముతోను కార్యక్రమమును ముగించారు.

గోలకొండ సమీపాన మహమ్మదీ లైన్లలోని నివాసుల బేదఖలీ

చాలా మేరకు జరిగినట్లు వెల్లడి

హైదరాబాదు, డిసెం 28

గోలకొండ సమీపాన మహమ్మదీ లైన్లలో ఉన్న ఆర్మీ క్వార్టర్లను ఖాళీ చేయవలసినదిగా ఆదేశించబడిన వారిలోఎనభై కొందరు తప్ప, అందరూ డిసెంబరు 24 నుండి ఎలాంటి అభ్యంతరం చెప్పకుండా తమ క్వార్టర్లు ఖాళీ చేస్తున్నట్టు అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఇంతవరకు "అనధికారంగా" మహమ్మదీ లైన్లలో నివసిస్తున్న వారి బేదఖలు చేయడంలో బలవంతంగానీ, బాతీఖాళీగానీ జరుపబేదని పేర్కొనబడినది. రాష్ట్రజమయతుల్-ఉలేమా అధ్యక్షుడు మౌలానా మహమ్మద్ మారూఫ్ ఈ లైన్లలో వర్యటించారు. అధికార వర్గాలవారిపైఎలాంటి ఫిర్యాదులు లేవన్న విషయాన్ని ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.

ఈ లైన్లలోని క్వార్టర్లలో ఉంటూన్న వారికి ప్రత్యామ్నాయ వసతి కల్పించబడడమే కాకుండా, 500 రూపాయలు ఇవ్వబడుతాయి.

—

కరీంనగరంజిల్లా లోకల్ లైబ్రరీ అధారిటీకి జరిగిన్నాలనుండి సభ్యుల ఎన్నిక

కరీంనగరం, డిసెంబర్ 28

డిసెంబరు 22వ తేదీన కరీంనగరం జిల్లా లోకల్ లైబ్రరీ అధారిటీకి జరిగిన్నాల రెవెన్యూ డివిజన్ పౌర గ్రంథాలయ సభ్యుల సమావేశమైతమలో నుండి ఇద్దరుసభ్యులను ఏకగ్రీవముగ ఎన్నుకున్నారు.

ఎన్నికైనవారిలో ఎల్లారెడ్డి గ్రామవాస్తవ్యులు ఇదివరకు పంచాయతి సమితి అధ్యక్షులుగా యుండిన శ్రీ వెంకటరెడ్డిగారోకరును, పోతుగల్ గ్రామవాస్తవ్యులు శ్రీసుధాకర్‌రావుగారు మరోకరు.

డిసెంబర్ 20న పెద్దాపల్లి రెవెన్యూ డివిజన్ పౌర గ్రంథాలయముల సభ్యుల జిల్లా లోకల్ లైబ్రరీ అధారిటీకి జరిగిన సభ్యుల ఎన్నికలలో బ్రహ్మాండమైన పోటీ జరిగినది. మొత్తం 127 మందిఓటర్ల మింబాలె 128మంది హాజరైనట్లు తెలియుచున్నది. మిగతా వలుగురిలో ఒకరు మరణించినందున రాలేదట. మరి నుగ్గురు మాత్రము హాజరు కానివారట. శ్రీ వెంగళ హనుమయ్య, శ్రీ సీతారాం రెడ్డి శ్రీ యం. మనోహర్ రెడ్డి, శ్రీ గ్యాదంగి లక్ష్మీనారాయణ గారలు పోటీచేయగా శ్రీయం మనోహర్ రెడ్డి శ్రీ గ్యాదంగి లక్ష్మీ నారాయణలు గెలుపొందినారు.

మహబూబ్‌నగర్‌లో 'కుటుంబ నియంత్రణ సదస్సు' నిర్వహణ

మహబూబ్‌నగరు, డిసెం 28

మహబూబ్‌నగరు పంచాయత్ సమితి, నగర పురపాలక సంఘం వారిచే మహబూబ్‌నగరులో రెండు రోజుల పాటు "కుటుంబ నియంత్రణ సదస్సు నిర్వహించబడినది.

ఈసందర్భంలో జిల్లా కలెక్టరు శ్రీ బి.ఎల్. టిట్సు మాట్లాడుతు, విద్యాగంధంలేని గ్రామాలలో ప్రచారము చేయవలసిన అవశ్యకత ఉందనీ, కుటుంబ నియంత్రణ అవసరముందని అన్నారు. కుటుంబనియంత్రణ విజయవంతమైనప్పుడే మన దేశార్థిక పరిస్థితి మెరుగు అవుతుందని ఆయన అన్నారు.

జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె.కె. రెడ్డి మాట్లాడుతూ వైద్య శాఖ యొక్క అనుభవజ్ఞులైన సిబ్బంది ద్వారా కుటుంబ నియంత్రణ కార్యక్రమం గ్రామ గ్రామానికి చేరాలని అన్నారు. అవిద్యావంతులైన ప్రజలకు "ఆపరేషన్ -శస్త్రచికిత్స- అనే పదం భయాన్ని కల్గిస్తున్నదనీ, అందువల్ల ఆ పదాన్ని వాడకుండా మరోపేరు వాడాలని శ్రీ రెడ్డి సెలవిచ్చారు.

శ్రీ ఆబ్బుల్ కలాం సిద్దికు, శ్రీ విజయమోహన్ రెడ్డి కూడా మాట్లాడారు.

రెండవరోజు సదస్సు స్త్రీలకోసం ఉద్దేశించబడినది. ఈ సదస్సు ప్రాముఖ్యాన్ని శ్రీమతి కె. కె. రెడ్డి వివరించారు. దేశజనాభాను అరికట్టడానికి గాను ప్రభుత్వం ఉద్దేశించిన ఈ పథకాన్ని బలపర్చవలసినదిగా స్త్రీలకు విజ్ఞప్తి చేశారు.

....

ఫాతిమాజిన్నా మురా విధ్వంసన చర్యలు

కరాచీ, డిసెం 28

పాకిస్తాన్ అధ్యక్ష స్థానానికి పోటీ చేస్తున్న మిస్ ఫాతిమాజిన్నా ఎన్నికల చిహ్నము గుర్తుగా నిర్మించిన 20 అడుగుల ఎత్తు లాంతరు గేటును అచూకీ తెలియనివారెవరో కూలగొట్టారని వీరు విస్తోళ్ళు లాతీలను ధరించి వచ్చి దాడిజరిపారని తెలుస్తున్నది.

గేటు అర్టిలరీ మైదానంలో నిర్మింపబడినది 40 మంది గత రాత్రి జీపులలో వచ్చారట వీరిలో కొందరు ఇతరులెవరూ తమ విధ్వంసనకు అడ్డుకుండా విస్తోళ్ళతో కాపలాకాస్తుండగా మిగతావారు గేటును కూలగొట్టారట.

.....

మలేసియాపట్ల ఇండోనీషియా పోరాట విధానం

ప్రపంచ శాంతికి అనుగుణ్యం కాదని నేపాల్ రాజు మహేంద్ర

ఖట్మండు, డిసెం 28

మలేసియాకు వ్యతిరేకంగా ఇండోనీషియా అవలంబిస్తున్న పోరాట విధానంవల్ల ఉత్పన్నమైన పరిస్థితి ప్రపంచ శాంతికి అనుగుణ్యంగా లేదని నేపాల్ రాజు మహేంద్ర వర్తించారు.

ఉభయదేశాల ప్రపంచ శాంతి దృష్ట్యా పరస్పర సౌహార్దం ద్వారా ఈ సమస్య పరిష్కరింపబడుతుందన్న ఆశాభావాన్ని మహేంద్రరాజు ఇక్కడ సమావేశంలో వెలిబుచ్చారు.

భారత్‌లో కాశ్మీర్ విలీన ప్రయత్న ప్రతిఘటనకు పాక్ 'ప్రతీకార' చర్యలు

—భుట్టో బెదరింపు

కరాచీ, డిసెంబరు 28

జమ్ము- కాశ్మీరు రాష్ట్రములో భారత రాష్ట్రపతి పాలనను విధించగలిగేందుకు వీలుగా రాజ్యాంగనిబంధనలను విస్తరిస్తూ భారత ప్రభుత్వము గైకొన్న నిర్ణయాన్ని పాకిస్తాన్ సవాలుగా భావిస్తున్నది.

ఇప్పుడొక ఎన్నికల సంగంలో పాక్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో మాట్లాడుతూ పై విషయం పేర్కొన్నారు

భారత యూనియన్‌లో జమ్ము-కాశ్మీరును "విలీనం" చేసే ఇండియా ప్రయత్నాన్ని ఎదుర్కోవడానికిగాను పాకిస్తాన్ ప్రతీకారచర్యలు" గైకొంటుందని శ్రీ భుట్టో అన్నారు.

ఈ విషయంలో పాకిస్తాన్ ప్రభుత్వం పూనుకొనే చర్యలన్నీ జనవరి 8 వ తేదీన జరుగనున్న అధ్యక్ష ఎన్నికతర్వాతనే గైకొనబడుతాయని ఆయన అన్నారు.

గత ఆరేళ్లుగా పాకిస్తాన్‌లో కొనసాగిన పటిష్టమైన ప్రభుత్వం ఫలితంగా స్వతంత్రమైన విదేశాంగ విధానం కారణముగా కాశ్మీరు విషయములో తాము పెక్కు ఆసియా, లాటిన్, అమెరికా, ఆఫ్రికన్ దేశాల సానుభూతిని పొందామని భుట్టో ప్రస్తావించారు.

"సమీప భవిష్యత్తులోనే మీరు ఉత్తమ ఫలితాలు చూస్తారు"అని ప్రజనుద్దేశిస్తూ చెప్పారు.

....

దక్షిణ సముద్రంలో తుఫానువల్ల నష్టాలు

సిలోన్, మృతులసంఖ్య వెయ్యి ఉండవచ్చని అనధికార అంచనా

కొలంబో, డిసెం 28

ఇండియా-సిలోన్‌ల మైదాన నౌకాదళ సిబ్బంది దక్షిణ భారతం మరియు సిలోన్ మధ్య సముద్రమందు తుఫాను కారణంగా దెబ్బతిన్నవారికి తోడ్పడటంలో పరస్పరంకలసి పనిచేస్తున్నారు.

సిలోన్ తుఫాను బాధితులరక్షణకై భారత విమానాల సహాయాన్ని కోరలేదని ఇక్కడి భారత హైకమిషన్ కార్యాలయం ప్రకటించింది. ఇటీవల తుఫాను మరియు ఉప్పెనవల్ల కలిగిన ఆస్తి ప్రాణ నష్టం ఇంకా నికరంగా లెక్కకట్టబడలేదు. కనీసం వేయి మందయినామృత్యువుపాత పడినారని అనధికార అంచనా. ఈ తుఫానుకు ట్రింకోమలీ రేవు దెబ్బతిన్నది. ఇది కనీసం ఆరునెలలవరకైనా నిరుపయోగం కాగలదని తలుస్తున్నారు. మన్నారుకు మిగతా దేశతో సంబంధాలు లేకుండా అయింది. తుఫాను బాధితుల పునరావాసానికై తోడ్పడేందుకు సైన్యం పిలిపించబడింది.

—....

హరినారాయణ ఆప్టే శతతమ జయంత్యుత్సవం

నగరంలో జనవరి 2, 3 తేదీలలో

హైదరాబాద్, డిసెం 29

మరాఠీ గంధ సంగ్రహాలయం, రవీంద్రభారతిలో 1865 జనవరి 28 తేదీలలో హరినారాయణ ఆప్టే శతతమ జయంత్యుత్సవాలు నిర్వహించబడుతాయి.

జనవరి రెండవ తేదీన ఉదయం 10-30 గంటలకు మరాఠీ గంధ సంగ్రహాలయంలో మహారాష్ట్ర విఖ్యాత నవలాకారుడి రచనలు తెలియజేసే ప్రదర్శనకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందారెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. మాజీ కేంద్రమంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

మధ్యనటిరోజు సాయంత్రం 5-గంటలకు రవీంద్రభారతిలో గవర్నరు పట్టం భానుప్రకాశ్ అధ్యక్షతన ఉత్సవాలు ప్రారంభ మవుతాయి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వసంతరావునాయక్ ఈ వలసినవన్ని ప్రారంభిస్తారు, ఆప్టేవారి ఉత్సవాల్లో న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తెలుగులోకి అనువదించినట్టి ఒకనవలను గవర్నరు ఆవిష్కరిస్తారు ప్రొఫెసర్ అనంతశేకర్ ఈ సమావేశంలో మాట్లాడుతారు.

— —

క్రిమిసంహారానికి ఉపయోగపడే కొత్త మందు

లండన్, డిసెంబరు 28

"సెవిరిన్"ను తయారు చేయడములో బ్రిటిష్ మందుల తయారీ పరిశ్రమ కొత్త విజయాన్ని సాధించినది. వ్యాధులనుకలిగించే రకరకాల క్రిముల నిర్మూలనకు ఉపయోగపడే మందిది. దాదాపు పౌ 400,000ల ఖర్చుతో ఎనిమిదిసంవత్సరాలు జరిగించిన పరిశోధనల ఫలిత మీమందు.

లేఖావళి

చెంపాపేట నివాసుల ఇబ్బందులు

అయ్యా!

హయాత్‌నగరు జిల్లాకు లోగల చెంపాపేటలోని హరిజన కుటుంబాలకు మంచినీరు దొరకక తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నారు. ఇంతవరకుఇండ్లలో వాడకంకొరకు తెచ్చుకొనే ఉప్పునీటికి ఇప్పుడు త్రాగడానికి వినియోగించుకోవలసి వస్తున్నది. మంచినీటి కొరకు వాల్గుమోట్లు అనే బావివద్దకు వెళ్ళవలసి వున్నది. దానిలో నీటిని తీసుకవెళ్ళడానికి హరిజనులకు అవకాశము ఇవ్వరు. ప్రభుత్వం దీనిని తగ్గించి నప్పటికి యిది పైస్థిరేటు అనేగా చలామణి అవుతున్నది. ఇక, హరిజన స్త్రీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు చెప్పవలసినారు.

హరిజనుల మంచినీటి కొరత సమస్యను పరిష్కరించడానికై అధికారులు సత్వరచర్యను తీసుకొనగలరని మేము ఆశిస్తున్నాము.

ఇట్లు
చెంపాపేట్ ఎస్.విజయకుమార్

.... —

మహబూబునగరం జిల్లాలో ధాన్యంధరలు: అధికారులధోరణి

అయ్యా!

ప్రభుత్వం ధాన్యం ధరలను నిర్ణయించింది కాని ధాన్యం మాత్రం ఆ నిర్ణీత ధరలకు అమ్మబడడంలేదనేది నగ్నసత్యం. వ్యాపారస్తులు నిర్ణీత ధరకంటె క్వింటాల్‌కు 10 రూపాయలు, 12 రూపాయలు ఎక్కువకు గూడ జడ్‌చర్ల, మహబూబునగరం ఆడితీలమీద కొంటున్నారు. ఈ విషయాన్ని అడిగే వాడుడు లేడు. మోసకారులయిన వ్యాపారులు అమ్ముకంపట్టి మాత్రం నిర్ణీత ధరలకు మించకుండా వేయటం, ప్రతి క్వింటాల్ మీద 10, 12 రూపాయలు ఎక్కువ యివ్వడం జరుగుచున్నది. పాపకారులు అవిధంగా కొన్న ధాన్యం ఇతర రాష్ట్రాలకు దొంగతనముగా రవాణా చేయుచున్నారు. ఇంత జరుగుతుంటే ప్రభుత్వాధికారులు కార్డ్లపైనవున్న అధికారులు ఏం చేస్తున్నారో తెలియదు!

మహబూబునగరం జిల్లా గ్రామాలలో ధాన్యం ధరలు రోజు కు రోజు పెరుగుతున్నాయి. గ్రామాలలో ఉన్న మారుమూల గాండ్లు ధాన్యాన్ని ప్రభుత్వ నిర్ణీత ధరల కంటె ఎక్కువ ధరలకు కొని, జడ్‌చర్ల, మహబూబ్‌నగరము ఆడితీల మీద ఇంకా ఎక్కువ ధరలకు అమ్ముకొనడము జరుగుచున్నది. ఐతే ఈ వ్యవహారము ఇట్లే జరుగ వలసిందేనా? ప్రభుత్వము ధరలను ఎందుకు నిర్ణీతము చేయాలి? చేసినా, ఎందుకు ఖచ్చితంగా ధరలను అదుపులో పెట్టకూడదు. మోసకారులైన వ్యాపారస్తులు చేసేయెత్తులను ప్రభుత్వాధికారులు గుర్తించక పోవడం, గుర్తించినా వారిని తగురీత్యా శిక్షించక పోవడం చాలా విచారకరమైన విషయం. ఈ విధమైన చీకటి బజారు పద్ధతులు పెరిగిపోతుంటే, ప్రభుత్వాధికారులు చూస్తూ ఊరకుంటే మన ప్రజాస్వామ్య విధానానికే తీరని దోహం కాదా?

కాబట్టి ప్రభుత్వం ఇకనైనా పట్టణాలలో, పల్లెటూళ్ళలో నిర్ణీత ధరల కంటె ఎక్కువ ధరలకు ధాన్యం అమ్మబడకుండా మరియు ఎక్కువ ధరలకు కొనుగోలు జరుగకుండా తగు చర్య తీసికొన్నట్లయితుంది. లేకపోతే మహబూబునగరము జిల్లాకు ధాన్యంకొరత పరిస్థితి యేర్పడవచ్చునని చేరే చెప్పనక్కరలేదు.

ఇట్లు
టి. కిషన్‌సింగు
జానంపేట, తాలూకా
జిల్లా మహబూబు నగరం

— ...

రాష్ట్రంలోని 20 గెస్టు హవుజులు

టూరిస్టు విభాగానికి అప్పగింత

హైదరాబాదు, డిసెం 28

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోగల దాదాపు 20 గెస్టుహవుజులనిర్వహణాధికారం సమాచార ప్రజా సంబంధాల శాఖ టూరిస్టువిభాగానికి త్వరలో అప్పజెప్పబడనున్నట్లు తెలుస్తున్నది

ప్రస్తుతం ఈ గెస్టుహవుజులు వివిధ శాఖల మేనేజిమెంటు క్రింద నిర్వహింపబడుతున్నాయి.

డబ్బు అపహరణకై నాతాల్ల గూడెంగొల్లవాని ఘోరహత్య

-గోలకొండప్రతిక విలేఖరి-

భువనగిరి, డిసెం 28

నాతాల్లగూడెం గ్రామ రామన్నపేట నివాసియైన జాంటి పీరు మల్లయ్య అను గొల్లవాడు ఆయిల్ ఇంజన్ పరికరములు తీసుకరావటానికి భువనగిరికి వచ్చుచుండగా మాంచాపురం గ్రామ సమీపమున వలిగొండ గ్రామ కౌంసాలివాడు కలసి ఇంజన్ పరికరములు భువనగిరిలోఉన్న భాదర్ అను మెకానికల్ వద్ద ఇప్పి తెచ్చనని సదర్ గొల్లవానిని తోడుకొని భాదర్ వద్దకు వచ్చెను. గొల్లవాడు భాదర్ మెకానికల్ కౌంసాలివాడు ముగ్గురు కలసి రిక్షాపైన అంజాపురం గ్రామానికిపోయి, మద్యంసేవించి 16-12-64 వాడు రాత్రి సుమారు 8 గంటలకు అంజాపురం తోవలో సదర్ గొల్లవానిని హత్యచేసి అతనివద్ద నున్న 214 రూపాయలు, వెండి వస్తువులు తీసుకొనిపోయిరి.

ఇట్టి దుస్సంఘటన ఘటనేసర్ పోలీసువారలకు తెలియగానే హత్య జరిగిన ప్రదేశమునకు వెళ్ళి శవ పంచనామా జరిపి శవమును పైదాబాదు ప్రభుత్వ ఆసుపత్రికి పరీక్షకొరకు చేర్చి తదుపరి శవమును బంధువులకు అప్పగించిరి.

హత్యచేసిన హంతకులను పోలీసువారు అరెస్టు చేసుకొని వారు దొంగిలించిన వెండి వస్తువులు, భువనగిరిలో పట్టుబడినవి. హత్య విషయములో హంతకులపై కేసున మోదుచేసి పోలీసువారు విచారణ జరుపుచున్నట్లు తెలియుచున్నది.

....—

యు. ఎస్. లో వరదల వల్ల కల్గిన నష్టాలు

శాన్‌ఫ్రాన్సిస్కో డిసెం 23

యునయిటెడు స్టేట్సు వాయవ్య ప్రాంతంలో గత వారం వచ్చిన వరదలవల్ల మొత్తం 44 మంది చనిపోయారని 17వేల మంది నిరాశ్రయులయినారని జరిగిన అస్తినష్ట వెయ్యి మిలియన్ డాలర్లని తెలుపబడుతున్నది.

సిద్దిపేటలో శ్రీ గీతాజయంతి

సిద్దిపేట, డిసెంబరు 28

స్థానిక శ్రీసమాజానంద గీతాసమాజము వారిచే గీతాజయంతి జరుపబడినది. ఉదయము సామూహిక గీతాపారాయణము, ఉపనిషత్పారాయణము జరిగినవి.

రాత్రి శ్రీమాన్ ముదుంబైగోవిందాచార్యులు అధ్యక్షతన బాల బాలికలచే గీతాపఠన గీతోపన్యాస కార్యక్రమము జరిగినది. తరువాత శ్రీ వేముగంటి నరసింహాచార్యులు అధ్యక్షతన బహిరంగ సమావేశము జరిగినది. శ్రీ ఆచార్యులుగారు తమ ప్రసంగములో భగవద్గీతలోని కర్మయోగ, పాఠస్త్యమును తెలుపుచు "ఇనక మహారాజు వంటి కర్మయోగుల నాదర్శముగా పెట్టుకొని గీతా సందేశమును నిత్య జీవితమున నాచరణయందుంచు కొనవలెనని యుద్బోధించిరి. శ్రీ ఉమాపతి లక్ష్మీరాజశర్మ ఉపన్యసిస్తూ" భగవంతుడైన శ్రీకృష్ణుడు గీతబాళయించి యున్నాడని అర్జునుని నిమిత్త మాత్రముగా నుంచుకొని ప్రపంచమునకు జ్ఞాన ధర్మముల నుపదేశించాడని తెలిపిరి.

శ్రీ డి. నరసింహాచార్యులు భారతమునకు ప్రాశస్త్యమును గూర్చినది భగవద్గీతయని మానవులందరు గీతను పఠించి జీవిత సాఫల్యము పొందవలెనని వివరించిరి.

శ్రీ ముదుంబైగోవిందాచార్యులు ఆధునిక యుగమున గాంధీమహాత్ముడు గీతాసందేశము ద్వారా భారతీయులను జాగృతులనుగా చేసిరని అభిలాషించిరి. శ్రీ గౌరీభట్ల మెట్టాయశర్మ కర్మయోగ ప్రాముఖ్యమును గ

సేల్ ఆఫీసర్ కార్యాలయం, కో-ఆపరేటివ్ సొసైటీస్,
సిటీ సర్కిల్, హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్

ఎ. సి. నెం. 528/62/కె తేది: 14-12-1964

వేలం ప్రకటన

1. డిపోహోల్డర్:- ప్రుడెన్షియల్ కో-ఆపరేటివ్ బెంటలీ అర్బన్ బ్యాంక్, లిమిటెడ్, నిజాంబాద్.
వెర్సస్
శ్రీ నబాబ్ మహమ్మద్ పోష్ దార్ ఖాన్ (అడ్జిమెంట్ కారీదారు)
} డిపో పైకం: 16718-98 పైసలు తదుపరి వడ్డీ, నిర్వహణ ఖరీదు మరియు ఇతర లీగల్ ఖర్చులు.

కాకట్టు ఇంటి నెం. 1452 (పాతది) మరియు 1-1-193 (కొత్తది) చిక్కడపల్లి, హైదరాబాద్‌నందు 29-12-1964 సా॥ 8-0 గం. వేలం చేయబడును. కొనదలచేవారికి స్వర్ణావకాశం వేలం సమయంలో ప్రవేశములో ఇంటిని తనిఖీ చేయవచ్చును.

షరతులు

1. వేలం అయిన వెంటనే స్థిరాస్తి ధరయొక్క 15% కు సమానమైన పైకమును కొనే సమయంలో సేల్ ఆఫీసర్‌కు డిపాజిట్ చెల్లించవలెను. అట్టి డిపాజిట్ చెల్లించని యెడల అస్తి తిరిగి అమ్మబడును.
2. మిగతా పైకము మరియు సర్టిఫికెట్‌కొరకు స్టాంపు ఫీజుకై కోరబడిన పైకమును అమ్మకం తేదీనుండి 15 రోజులలోపున చెల్లించవలెను.
3. పైన పేర్కొన్న గడువు లోపున డబ్బు చెల్లించని యెడల డిపాజిట్ స్వాధీనపరుచుకొని అస్తి తిరిగి వేలంచేయబడును. అట్టి కొనగోలుదారు అస్తి లీగల్ హక్కులు మరియు తిరిగి అమ్ముటలో వివిధమైన డబ్బులోని భాగమునకు పూర్తి హక్కులు వదులుకోవలెను. తరువాత వేలంలో డిపో పైకమునకు తక్కువ డబ్బు వచ్చేయెడల అట్టి వ్యత్యాసం మొదటి పాటదారు చెల్లించవలెను. ఎక్కువ పైకం వచ్చేయెడల క్లెయిమ్ చేయుటకు హక్కులేదు.
4. వేలం అమ్మకమును ఖాయపరుచుట లేక రద్దుచేయుటకు డిప్యూటీ రిజిస్ట్రార్ కోఆపరేటివ్ సొసైటీ, సిటీ సర్కిల్, హైదరాబాద్ వారికి హక్కుగలదు. అమ్మకం ఖాయం చేయనియెడల పాటదారుచే చెల్లించిన డిపాజిట్ వాపసు చేయబడును.
5. ఏ కారణము చూపక డిప్యూటీ రిజిస్ట్రార్ ఉత్తర్వుతో యెప్పుడైనా వేలం తేదీ మార్చవచ్చును.
6. ఇతర వివరములు, నిబంధనలు ఆంధ్రప్రదేశ్ 1964 కో-ఆపరేటివ్ సొసైటీల VII చట్టపు నిబంధనల ప్రకారం నిర్వహించబడును.

సరిహద్దులు: ఉత్తరం: స్థలం.
దక్షిణం: ఇంటి నెం. 1453 మరియు 1459 మరియు బాల్క్ నెం. 1452.
తూర్పు: హైదరాబాద్, ముషీరాబాద్ సిమెంటి రోడ్.
పడమర: స్థలం.

(సం) సేల్ ఆఫీసర్
కో-ఆపరేటివ్ సొసైటీస్, సిటీ సర్కిల్ హైదరాబాద్

శివరామపల్లి ఆశ్రమంలో వల్లభస్వామి అస్థి నిమజ్జనం

(గోలకొండ పత్రిక విలేఖరి)

హైదరాబాదు, డిసెం 28

శివరాంపల్లి గ్రామ సేవా కేంద్ర ఆశ్రమములో అఖిల భారత సర్వ సేవా సంఘ మాజీ అధ్యక్షులయిన స్వర్గీయ వల్లభస్వామి అస్థి నిమజ్జన కార్యక్రమం నిన్నర్వహించబడినది సర్వోదయ కార్యకర్తలు, నిర్మాణ కార్యకర్తలు సుమారు 200 మంది సమావేశమై సామూహిక ప్రార్థనలు జరిపారు. చక్కగ అలంకరించబడిన పేటికపయి మట్టి పాత్రలో వల్లభ స్వామి అస్థులు, చితాభస్మము పూచి భాది గుడ్డలతో, పూలతో అలంకరించబడినది ఖురాను, గీత నుండి మంత్రాలు, ప్రార్థనలు చదివిన తరువాత ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి అధ్యక్షులు శ్రీ ప్రభాకరుజీ సత్యము, కరుణ, ప్రేమ అనుసూత్రములను దృష్టిలో పెట్టుకొని ఆ మట్టి పాత్రలోగల అస్థులను, చితాభస్మమును ఆశ్రమమునగల మూడు మామిడిచెట్లలో వేయబడినవి. ఆచెట్లకు సత్యము, ప్రేమ, కరుణ అని నామకరణముచేస్తూ శ్రీయుతులు సాధు సుబ్రహ్మణ్యం, చౌదరి, వేదజీలు అస్థి నిమజ్జనంచేసిరి- అనంతరం కార్యకర్తలందరు రఘుపతి రాఘవ రాజారాం అని భజనలుచేస్తూ అస్థుల చితాభస్మముగల పెద్ద మట్టిపాత్రను తీసుకెళ్ళి అదే ఆశ్రమములో ప్రమదానం జరిపారు

చితాభస్మమును, అస్థులను ఆ పొలములో చల్లినారు- ఇది ఇక వల్లభ క్షేత్రముగా పరిగణించబడుతుంది- ఈ సమావేశమునకు సువిసిద్ధ గాంధేయవాది శ్రీ ఓంప్రకాశ్ గుప్తా అధ్యక్షత వహించిరి-శ్రీగుప్తా, ప్రభాకర్జీమాట్లాడుతూ వల్లభస్వామి గుణగణాలను స్మరించారు-

శ్రీచౌదరి స్వర్గీయ వల్లభస్వామికి చివరిరోజులలో చేసిన సేవను స్మరించారు-

శ్రీచౌదరి మాట్లాడుతూ ఆచార్య వినోబాజీ స్వర్గీయ వల్లభస్వామిని గూర్చి యిచ్చిన అభిప్రాయమును చదివి వినిపించారు- శ్రీ మగన్ చంద్ వేదజీ మాట్లాడుతూ గాంధీఘాటును అభివృద్ధి పరచుటకు తమ కవకాశమివ్వాలన్నారు- సాధుసుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ వల్లభస్వామికి మద్యనిషేధము అమలు జరుగుటకు దీక్షగైకొనాలన్నారు- శ్రీ వి. వెంకట రామారావు మాట్లాడుతూ స్వామీజీ వినోబాగారికి ఒక నిజమైన భక్తుడని అన్నారు- శ్రీ టోకర్సీలాల్ కపాడియా, శ్రీ జాఫరీ ప్రభృతులు ప్రసంగిస్తూ వల్లభస్వామి గుణగణాలను వారికి గాంధీ,వినోబాలకుగల చిరకాల సంబంధములను గూర్చి వివరించారు-

రు.121కోట్లుమహారాష్ట్ర ప్రణాళిక

ప్లానింగ్ కమిషన్ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెం 28

1965-66 సంవత్సరానికిగాను మహారాష్ట్ర వార్షిక ప్రణాళికకు 121 కోట్ల రూపాయల పెట్టుబడి వ్యయాన్ని ప్లానింగ్ కమిషన్ ఆమోదించింది.

రాష్ట్ర ప్రభుత్వం 123 కోట్ల రూపాయల పెట్టుబడిని ప్రతిపాదించినది.

నారాయణఖేడ్ బ్లాకులో జగపతిరావు పర్యటన

రుద్రవార్, డిసెం 28

రుద్రగొండలో రుద్రవార్ గ్రామ పంచాయతి సర్పంచు శ్రీ సంగారెడ్డి ఉపసర్పంచు శ్రీమతి నిర్మలాదేవి పంచుబు ప్రజలు మెరకు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ యుత జగపతిరావుకు స్వాగతమిచ్చి, సన్మానపత్రం బహూకరించారు. గ్రామములో పోస్టాఫీసు పాఠశాల భవనము, రహదారులు విద్యుచ్ఛక్తి, నీటి సరఫరా, పశువైద్య కేంద్రము, దవాఖానా ప్రసూతి, శిశు సంరక్షణకేంద్రము, వ్యవసాయభూములకు నీటి వసతి, రోగతల మరియు అవశ్యకత విషయము శ్రీ లక్ష్మారెడ్డి, శ్రీ శివరావు శేట్కారు -జిల్లా కాంగ్రెసు సెక్రటరీ-, శ్రీ వెంకటరెడ్డి -నారాయణ ఖేడ్ సమితి అధ్యక్షులు- ప్రశ్నలు సంధించారు. పరి సమాధాన విధి నుండి రోడ్డులు సాధనచేయమరియు జిల్లా పరిషత్ నుండి తగు విధముగా సహాయ పడదానికై శ్రీ జగపతిరావు హామీనము చేసిరి.



హైదరాబాద్-ఎ

బుధవారం డిసెంబరు 30

405.4 మీ (740 కిలోసైకిళ్)

ఉ॥6-30కు ప్రభాతం, 6-40 అంకా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తెలుగు వార్తలు, 7-15 సంకీర్తనం 7-30 మధురమణి అయ్యర్ 7-45 అంబాదాస్ అత్రే: ఖయాల్ 8-00 అం-వా, 8-15 లలిత సంగీతం: బి పరోజిని 8-30 మారెళ్ళ కేశవరావు: వయొలిన్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు. ఉర్దూ- 12-15 హైదరాబాద్ బి వరె 12-30 కార్మికుల కార్యక్రమము, (కిటయవాదినుండికిలే). 1-00మహిళా సమాజం 1-30 కుమార్ గంధర్వ, అక్దుల్ అజీజుఖాన్: వీణ 1-40 హిందీ-వా, 1-50 తెలుగు వా 2-00 కన్నడ లోకులకు 2-10 ఉ-వా, 2-20 ఎస్. ఎస్ రతన్ జంకర్ 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం 6-20 హైదరాబాద్ బి వరె, 7-00 తెలుగు-వా, 7-15 హైద్రాబాద్ బి వరె. 8-55 వర్తమానాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా 9-30 (ఢిల్లీనుండికిలే) 9-45 హైదరాబాద్ బివరె, 10-30అం-వా, 10-35 హైద్రాబాదు బి వరె, 11-00 వర్తమాన సమాప్తి.

హైద్రాబాద్-బి

89.42మీ (3355 కిలోసైకిళ్)

(హైదరాబాద్ మాతమే),

ఉ॥6-30హైదరాబాదుఎ వరె. 7-45 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసైకిళ్)

6-00 హైదరాబాద్ ఎ వరె. 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ(7140కిలోసైకిళ్)

-హైదరాబాద్ మాతమే-

మ॥ 11-45 మారెళ్ళ కేశవరావు: వయొలిన్ 12-30 హైదరాబాద్ ఎ వరె 1-30 ఎస్. సి. వసంతకోకిల 1-40 హైదరాబాదు ఎ వరె 2-01 వాద్య పైవిధ్యం 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 60.12 మీ (4990 కిలోసైకిళ్) 6-00 హైద్రాబాదు ఎ వరె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగు, 7-15గ్రామస్థుల కార్యక్రమం 7-30 సంగీతోత్సవం [మద్రాస్ నుండి కిలే] 8-55 హైద్రాబాద్ ఎ వరె. 9-15 తెలుగు తగ్గవార్తలు 9-30 హైదరాబాద్ ఎ వరె, 9-45 సంగీతోత్సవము, (మద్రాసునుండికిలే) 10-30 హైదరాబాద్ ఎ వరె 10-35 సంగీతోత్సవం మద్రాసునుండి కిలే) 11-00 వర్తమాన సమాప్తి.

హైద్రాబాద్-సి

245.9 మీ [1220 కిలోసైకిళ్]

వివిధభారతి (కిలే)

విజయవాడ

357.1 మీ. (840 కిలోసైకిళ్)

ఉ॥6-30కుప్రోదయం: 6-40అం-వా 6-45 భక్తిరంజని: -హైదరాబాదు నుండి కిలే- 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తెలుగు, 7-15 చతురంగం కదంబకార్యక్రమము 7-30 చిత్రపు సత్యాదేవి 8-00 అం-వా, 8-15 లలిత సంగీతము -హైద్రాబాద్ నుండి కిలే- 8-30 హైదరాబాదువరె 9-00 వర్తమానసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 2-00 మహిళా సమాజం -హైదరాబాద్ నుండి కిలే- 1-30 లలితసంగీతం 1-40 హిందీ-వా, 1-50 తెలుగు. 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00స్థానికవర్తమానములు. 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 వర్తమానాంశము -హైదరాబాదు నుండి కిలే- 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సంగీతోత్సవం -మద్రాసు నుండి కిలే- 8-55, ప్రసంగాంశం, 9-00 అం-వా, 9-15 ఆంగ్లంలో 9-25 విరామ సంగీతం 9-30 -ఢిల్లీ నుండికిలే- 9-45 సంగీతోత్సవము, -మద్రాసు నుండి కిలే- 10-30 అం-వా. 10-35 సంగీతోత్సవము -మద్రాస్ నుండి కిలే- 11-00 వర్తమాన సమాప్తి.

విజయవాడ - బి

200మీ [1500 కిలోసైకిళ్)

... వివిధ భారతి (కిలే)

కేరళలో కామరాజ్ ఎన్నికల ప్రచారం

ఎర్నాకులం, డిసెం 28

కేరళలో మధ్యాంతర ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించుటకు కాంగ్రెస్ అధ్యక్షులు కామరాజ్ జనవరి 12 వ తేదీన కేరళకు వస్తున్నారు.

కామరాజ్ కొన్నాళ్లు కేరళలో ఉంటారు. వివిధ ప్రాంతాలలో పర్యటించుతారు. .....

గ్రామాల్లో వైద్య విద్యార్థులు పనిచేయాలని నిర్బంధం

గ్రామసీమల అభివృద్ధికై రాష్ట్రపతి సూచన

బొంబాయి, డిసెం 28

మన దేశంలోని గ్రామ ప్రాంతాలవారికి సరైన వైద్య సౌకర్యాలు అందుబాటు కావాలంటే పోస్టు గ్రాడ్యుయేటు వైద్య విద్యార్థులు తప్పనిసరిగా గ్రామాల్లో పనిచేసేటట్లు ఏదో ఒక రీతిని నిబంధించడం అవసరమని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నిన్న భారత సర్జెన్ల సంస్థ రజతోత్సవాల్ని ప్రారంభిస్తూ సూచించారు. రాష్ట్రపతి ఈ సాయంత్రమే తిరిగి ఢిల్లీ చేరారు.

మనదేశ జనాభాలో 80 శాతం గ్రామాల్లోనే నివసిస్తున్నారు. వారికి అధునాతన వైద్య సౌకర్యాలు లభించడంలేదు. పేదవారి పరిస్థితుల్ని అభివృద్ధిపరచకపోతే ధనవంతుల పరిస్థితులు దిగవానిపై చేయగలదు తద్వారా దేశం అధ స్థితికి వస్తుంది అని రాష్ట్రపతి హెచ్చరించారు.

బొంబాయి ప్రముఖ పారిశ్రామిక ప్రాంతమైన పరేల్‌లో కింగ్ జార్జి మెడికల్ ఆసుపత్రి మైదానంలో ఈ సమావేశాలు నేడు మొదలైనాయి. నాల్గు రోజులుసాగే ఈ సమావేశాలకు 700 మంది ప్రతినిధులు, 80 మంది విదేశీ డాక్టర్లు హాజరవుతున్నారు. .....

ప్రధాన కార్యదర్శితో బంజార సుగళిసేవా సంఘ సభ్యుల చర్చలు

హైదరాబాదు, డిసెం 28

శాసనసభ్యుడు శ్రీ ఎస్. కేశవ నాయక్, ఆంధ్రప్రదేశ్ బంజార సుగళిసేవా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వాగమణాయక్ కోహోన్, దీక్‌లాల్ నాయక్‌తో సహా ఒక ప్రతినిధివర్గం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎస్. అనంతరామన్‌ను కలుసుకుని రాష్ట్రంలో నివసిస్తున్న బంజార్లు ఎదుర్కొంటున్న వివిధ విషయాలను గూర్చి చర్చించారు.

ఫిబ్రవరి 5 వ తేదీన వరంగల్లు జిల్లాలో నెక్కొండలో జరుగనున్న రాష్ట్ర బంజారుల ఐదవ వార్షిక సమావేశానికి హాజరు కావలసినదిగా ఈ ప్రతినిధివర్గం ప్రధాన కార్యదర్శికి విజ్ఞప్తి చేశారు

ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు

కరీంనగరంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి హితవు

కరీంనగరం, డిసెం 28

డిసెంబరు 28 వ కరీంనగరం మున్సిపల్ టౌన్‌హాల్స్ అంగ్లా లో జరిగిన కరీంనగరం జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశములో గౌ. కాసు బ్రహ్మానందరెడ్డి కార్యకర్తలకు హితవు చెబుతూ కాంగ్రెసు అర్గనైజేషన్ పటిష్ఠముగా చేయుటకై, కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ, సేవా భావముతో దీక్ష వహించాలని అన్నారు. కేవలం కార్యాలయములలో కుర్చీలలో బల్లలముందు కూర్చొని ఆఫీసు కార్యకర్తలు లేక ప్రభుత్వాధికారులు చేయవలసిన పనిచేస్తూ వుండటం మాని చేసి గ్రామాలకువెళ్ళి ప్రజల కైనందిన సమస్యలనర్థముచేసుకొని ప్రజలతో దృఢమైన సంబంధములనేర్పరచుకొనవలెనని అన్నారు.

ఎన్ని లోపాలున్నా ఒక కాంగ్రెస్ మాతమే దేశపు బాధ్యతలను నిర్వహించగల శక్తి కలిగి యున్నదనియు, బాధ్యతారహితముగాని విమర్శించే ఇతర పార్టీలకు అతాహతులేదనియు కూడా తమ భావమును వ్యక్తపరచారు అధికారము చేపట్టవలసినదే కాని కేవలం అధికార రాజకీయములు మాతమే దృష్టిలో యుంచుకొనిన మన ఆశయములు ఫలించవనియు, పదవులు అందరిని వరించవనియు, స్వాతంత్ర్య పోరాటములో త్యాగాలు చేసినవారందరికి పదవులు రాలేదనియు, పరిస్థితులు, అవకాశములబట్టి పదవులు కొంతకాలానికే రావచ్చునని యు, స్వర్గీయ అయ్యదేవర కాళేశ్వరరావు గారిని పేర్కొంటూ వారు ఎన్నిహోత్యాగాలుచేసి యున్నప్పటికి వారే పదవీ అలంకరించలేదు. చివరిరోజుల్లో స్పీకర్‌గా యుండటం తట్టిం చుట గొప్ప విషయం కాదనియు కార్యకర్తలగు పదవులు గురించి చెప్పారు.

6 వ సంయుక్త వారం
షమ్మీకపూర్, సాధన నటించిన
శరవణ ఫిలిమ్స్ సమర్పించు:
రాజ్‌కుమార్
(ఈస్టుమన్ కలర్)
సహాయనటులు: పృథ్వీరాజ్, ప్రాణ్, ఓకప్రకాష్, రాజేంద్రనాథ్, కాబులు.
సంగీతం: శంకర్-జైకిషన్.
ప్రభాత్ హైదరాబాద్ అజంతా నిజాంబాద్
దీపక్-హైదరాబాద్
అన్ని థియేటర్లలో
ప్రతిరోజు: 8-00, 6-15, 9-30
మరియు గుల్జార్ బీదర్ తీరందాజ్ గుల్బర్గా
సాదియా-భారంగాబాద్

9వ వారం

కా: ఎస్. టి. రామారావు, అంజలి, రాజనాల, రేలంగి, గిరిజ, గుమ్మడి.
రీగల్-ఖైరతాబాద్
ఆటలు: 6-30, 9-30
సెలెక్టు-బాలారం
ఆటలు: 2-30, 6-00, 9-30.

13 వ వారం
గారి ప్రొడక్షన్స్:
తోటలో పిల్ల కోటలో రాణి
(ఈస్టుమన్ కలర్)
కా: కాంతారావు, రాజనాల, రాజశ్రీ. కాంజలి, జయంతి.
రాహత్ విజయలక్ష్మి ఖుషీనాబాద్ అమీర్‌పేట
ఆటలు 6-00, 9-30

3వ వారం!
ప్రభాత్-నిజామాబాద్
—పూర్ణా రిలీజ్.

నేడే చూడండి

బసంత్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్
ఆటలు: 2-00, 6-00, 9-45
ఈస్టిండియా రిలీజ్.

నేడే చూడండి
కమల్: హైదరాబాద్
ప్యారడైజ్: సికిందరాబాద్
తపల్లక్ ప్రొడక్షన్స్ వారి
బొబ్బిలి యుద్ధం
నిర్మాత, దర్శకుడు: పద్మరామ్ నవయుగ

ప్రతిరోజు 3 ఆటలు:
2-00, 6-00, 9-30

నేటి రాత్రి

అమర్ టాకీస్-చిలకలగూడ
ఆటలు: 6-00, 9-30

6వ సంయుక్త వారం:
వి. శాంతారామ్:
గీత్ గాయా పత్థరోనే
(ఈస్టుమన్ కలర్)
కా: రాజశ్రీ శాంతారాం, జితేంద్ర, భారతి, సురేంద్ర. కె. దాటి.
దర్శకత్వం: వి. శాంతారాం
నౌరంగ్ హైదరాబాద్ నటరాజ్ నిజాంబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30.
—విజయ రిలీజ్.

7 వ వారం
ప్రతివారికి వినోదాన్నిచ్చే మహత్తర చిత్రం
హోవర్డ్ హాక్స్ సమర్పించు:
హటారి
క్రిస్మస్ సెలవుల వినోద కాలక్షేపానికి మీ అప్తులైనవారికి హటారి టికెట్‌ను క్రిస్మస్ బహుమతిగా యివ్వండి.
మీ పిల్లలతో చూడండి! స్వంత పిల్లలు లేనియెడల స్నేహితుల పిల్లలను తీసుకొనివచ్చి పూర్తి వినోదాన్ని పొందండి.
క్రిస్మస్ వారమునకు నేడే బుక్ చేసుకోండి.
ప్రతిరోజు 3 ఆటలు:
3-30, 6-30, 9-30
ప్లాజా-సికింద్రాబాద్

8వ సంయుక్త వారం
ఛాయాచిత్ర వారం
మంచి మనిషి
డైరక్టరి
కె. త్రిపురనేని
సాగర్-హైదరాబాద్ అలంకార్-సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30 ఆటలు: 6-00 9-30
—వాడి రిలీజ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు (ప్రాజెక్టు వింగ్)

పోచంపాడు ప్రాజెక్టు

పోచంపాడు ప్రాజెక్టు (ఆర్మూర్ తాలూకా, నిజామాబాద్ జిల్లా ఆం ప్ర) ఈ దిగువ చూపబడిన పనులకొరకు రిజిస్టరు చేయబడిన పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్ల నుండి మరియు పేరుపొందిన ఫర్మ్‌లనుండి సీల్డు చేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని వివరములు	పనియొక్క అంచనా	ఆర్నెస్టుడబ్బు డిపాజిట్ చలాను	టెండరు ప్రతుల ధర సేల్స్ టాక్స్‌తోసహా	పనిపూర్తి చేయు కాలము	అగ్రిమెంటు విధానము	టెండర్లు తీసుకొనబడు తేది
1.	గోదావరి సౌత్ కెనాల్ ప్రత్యుట.						
	i) కాలువ మైలు 7/0 నుండి 7/4	3.70 లక్షలు	9,250/-	35-70	2 సం॥	ఎల్. ఎస్.	27-1-1965
	ii) కాలువ మైలు 7/4 నుండి 8/0	3.70 ,,	9,250/-	35-70	2 సం॥	ఎల్. ఎస్.	,,
	iii) కాలువ మైలు 8/0 నుండి 9/0	6.10 ,,	15,250/-	35-70	2 సం॥	ఎల్. ఎస్.	,,
2.	ఎడమ ప్లాంకు ఎర్త్ ఎం బ్యాంకుమెంటు Ch 26 నుండి 80 వరకు రీచ్ నం. 1	6.44 ,,	16,100/-	26-52	1½ సం॥	కె-2	,,
3.	ఎడమ ప్లాంకు ఎర్త్ డాము Ch 80 నుండి 69 వరకు రీచ్ నెం. 2	10.74 ,,	26,850/-	26-52	2 సం॥	,,	,,
4.	ఎడమ ప్లాంకు ఎర్త్ డాము Ch 69 నుండి 98 వరకు రీచ్ నెం. 3.	9.70 ,,	23,250/-	26.52	2 సం॥	,,	,,
5.	డైస్టేజి గ్యాలరీ నిర్మాణము - రీచ్ నెం. 1 (బ్లాకు 1 నుండి 7 వరకు)	1.09 ,,	2,725/-	26-52	6 నెలలు	,,	,,
6.	డైస్టేజి గ్యాలరీ నిర్మాణము - రీచ్ నెం. 2 (బ్లాకు 7 నుండి 14 వరకు)	1.05 ,,	2,625/-	26-52	6 నెలలు	,,	,,
7.	డైస్టేజి గ్యాలరీ నిర్మాణము - రీచ్ నెం. 3 (బ్లాకు 14 నుండి 21 వరకు)	1.05 ,,	2,625/-	26-52	6 నెలలు	,,	,,

1. టెండర్లు సూపరింటెండింగు ఇంజనీయర్ పి డబ్ల్యు. డి గోదావరి వ్యాలీసర్కిల్ పోచంపాడు ప్రాజెక్టువద్ద, ఆర్మూరు తాలూకా, నిజామాబాద్ జిల్లా ఆం. ప్ర. గారికే అయావనులకు ఎదురుచూపబడిన తేదీలలో తీసుకొనబడును మరియు అదేరోజు గం॥ 15-30 లకు తెరువబడును.
2. టెండరు ప్రతులు సూపరింటెండింగ్ ఇంజనీయర్ గోదావరి వ్యాలీసర్కిల్ పోచంపాడు ప్రాజెక్టువద్ద ఆర్మూరు తాలూకా, నిజామాబాద్ జిల్లాఆఫీసులో చూడవచ్చును. టెండరు ప్రతులు అదేఆఫీసునుండి తేది 19-1-65 నుండి టెండరు ప్రతినిలువ చెల్లించి అయినను లేక మనియార్డరుచేసి అయినను పొందవచ్చును. అట్టి దరఖాస్తులు తేది 15-1-65 వరకు మాత్రమే స్వీకరించబడును.
3. టెండరు ప్రతుల విలువ ఏవిధముగానైనను తిరిగి యివ్వబడదు. పోస్టుద్వారా పంపబడినచో, అవి తోల్పోయినచో, లేక చేరుటలో ఆలస్యమైన సూపరింటెండింగు ఇంజనీయర్ గోదావరి వ్యాలీసర్కిల్ బాధ్యులు కాజాలరు.
4. ఏ ఒక్క టెండరయినను, మొత్తము టెండర్లయినను సూపరింటెండింగ్ యింజనీయర్ గోదావరివ్యాలి సర్కిల్ ఏవిధమైన కారణములు చూపకయే తిరస్కరింపబడును.
5. i) మొదటి కాలములో చూపబడిన పనిపూర్తి యగువరకు 7 1/2 % పనిఅయిన దాని విలువలో తగ్గించబడును.
ii) అటము నెంబర్లు 2, 3, 4, 5, 6, 7 మరియు 8 పనులకొరకు ఆర్నెస్టుచేయబడిన 40 శాతం పనిపూర్తి యగువరకు, అదిసవర్ సెక్యూరిటికొరకు ఆ పనులకు చెల్లించు పనులనుండి 2 1/2 % తీసుకొనబడును. ఆ తర్వాత పని పూర్తి యగువరకు 5 0/0 మాత్రము తీసుకొనబడును.
6. 4 వ కాలములో చూపబడిన ఆర్నెస్టు డిపాజిట్లు రెవిన్యూడిపాజిట్లకు మరకట్టి, ఈ క్రింది ఎగ్జిక్యూటివు ఇంజనీయర్లను పేర్కొనవలయును.
1. ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ ఇన్ చెస్టుగేషన్ డివిజన్ పోచంపాడు ప్రాజెక్టు కా॥ ఆర్మూర్ జి॥ నిజామాబాద్, 2, 3 మరియు 4, 8 ,, 1 వ పనికొరకు
2. ,, ,, మెయిన్ క్యానాల్ కన్‌స్ట్రక్షన్ డివిజన్ ,, ,, ,, 5, 6 మరియు 7 పనులకొరకు.
3. ,, ,, C. D. NO. 1 ,, ,, ,,
7. చీఫ్ ఇంజనీయర్ మేజరు ఇరిగేషన్ మరియు జనరల్ (ఇరిగేషన్ శాఖ) L. S. డిపాజిట్లు 50,000/- వరకు ఆమోదించును. అట్టి డిపాజిటు చేసినఎడల, ఆర్నెస్టు డబ్బు డిపాజిటు టెండరులో నమూనాపద్ధతుకు కాంట్రాక్టు డబ్బులో 1 శాతం అగును, మరియు 3 1/2 శాతం బిల్లునుంచి ఆవుదల చేయబడును.

సం॥ ఆర్. యల్. రాజు
సూపరింటెండింగు ఇంజనీయరు, గోదావరివ్యాలి సర్కిలు.

భారతాధ్యక్షుని తరపున డివిజనల్ ఇంజనీర్ ఉత్తర్వు ప్రకారం
సికింద్రాబాద్ డివిజన్, సెంట్రల్ రైల్వే బొగ్గుచూర

వేలం అమ్మకం

సికింద్రాబాద్ వార్తు డివిజన్‌యొక్క బొగ్గు చూర కంట్రాక్టు 1-1-1965 నుండి 31-12-65 వరకు నిర్వహించుటకు జాల్నా అసిస్టెంట్ ఇంజనీర్స్ ఆఫీసులో 18-1-1965 సోమవారం ఉ॥ 10-00 గం. మరియు పూర్ణా అసిస్టెంట్ ఇంజనీర్స్ ఆఫీసులో 19-1-1965 మంగళవారం ఉ॥ 10-00 గం. సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్, రైల్వే రిక్రియేషన్ క్లబ్‌లో 21-1-1965 గురువారం ఉ॥ 10-00 గం. మరియు వెస్టరన్ డివిజన్ బొగ్గుచూర 22-1-1965 శుక్రవారం ఉ॥ 10-00 గం. మరియు ఈస్టరన్ డివిజన్ బొగ్గుచూర 28-1-1965 శనివారం ఉ॥ 10-00 గం. వేలం వేయబడును.

క్యాటలాగ్స్, అమ్మకం షరతులు, నిబంధనలను

మెసర్స్: జె. మూసా అండ్ సన్స్ నుండి పొందవచ్చును

ప్రఖ్యాత పబ్లిక్ అండ్ సెంట్రల్ రైల్వే ఆక్షనీర్స్
దివాన్ దేవిడి, హైదరాబాద్-2 ఆం-ప.

గ్రామ్: ఆక్షనీర్స్. ఫోన్: 44111.

ప్రకటన

ప్రభుత్వ నిజామియా జనరల్ ఆసుపత్రికి, ఆయుర్వేద ఆసుపత్రికి ఇండియన్ మెడిసిన్ ఫార్మసీ (ఆయుర్వేద, యూనానీ)కి మరియు ప్రభుత్వ హోమియో ఆసుపత్రి, జాంబాగ్‌కి ది. 1-4-1965 నుండి ది. 31-3-1966 వరకు కావలసిన ఆహార పదార్థములను, తదితర అవసరములను సరఫరా చేయుటకై హైదరాబాదు ఇండియన్ మెడిసిన్ డిపార్టుమెంటు స్పెషల్ ఆఫీసరుగారి కార్యాలయమునందు సీల్డు టెండర్లు (రెండు సెట్లు) 27-1-1965 తేది సాయంత్రం 3 గంటల లోపుగా కోరబడుచున్నవి.

ఆసుపత్రి అవసరముల పెద్దూలు, టెండరు షరతులు, టెండరు పత్రముల రెండు సెట్లు దరఖాస్తుదారులు పై కార్యాలయమునందు పొందవచ్చును. దరఖాస్తునందలి ప్రతియొక్క భాగమునకు రూ. 5-00 (అయిదు రూపాయలు మాత్రం) చలానాను దరఖాస్తులతో జతపరచి పంపవలెను. టెండరు పత్రముల సెట్టుపై విధించిన అమ్మకపువన్ను పై కార్యాలయమునందు డబ్బు రూపమున తీసుకొనబడును. ఆ అయిదు రూపాయలను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌నందుగాని లేక వాని బ్రాంచిలలోగాని, ప్రభుత్వ ఖజానాలలోగాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముయొక్క XXIII మెడికల్ (బి) ఆసుపత్రి రసీదులు-యూనానీ ఆసుపత్రి అను అకౌంటు కింద జమకట్టవలెను.

గమనిక:- ప్రతి టెండరు ఫారమునకు ది. 31-10-1964వ తేదివరగాని, ఆ తదువరిగాని, తహసీల్దారు సంతకముతో పొందబడిన సాల్వెన్సీ సర్టిఫికెటునుగాని లేక గెజిటెడ్ ఆఫీసరు ఆమోదమును పొందిన వాని నకలునుగాని, నియమిత పత్రములలో పూరింపబడిన ఇన్‌కంటాక్సు వెరిఫికేషను, సేల్సుటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్ల తోసహా జతపరచి పంపవలెను.

జి. హనుమంతరెడ్డి
స్పెషల్ ఆఫీసరు,
ఇండియన్ మెడిసిన్ డిపార్టుమెంటు
మోతీగల్లి, హైదరాబాదు.

హైదరాబాదు
ది. 18-12-64

దక్షిణ మండల పాఠశాలల క్రికెట్:

హైదరాబాదు బాలుర ఘన విజయం

బెంగుళూరు, డిసెంబరు 28

గులామ్‌అహమద్ ట్రాఫీ నిమిత్తం జరుగుతున్న అఖిల భారత పాఠశాలల క్రికెట్ టోర్నమెంటు దక్షిణమండలం పోటీలో హైదరాబాదుపాఠశాలలజట్టు ఆంధ్రజట్టును ఒక ఇన్నింగ్స్ 404 పరుగుల తేడాతో ఓడించింది.

ఈ సెమీ ఫయినల్స్ మ్యాచ్‌లో హైదరాబాదు జట్టు మొదటిఇన్నింగ్స్‌లో 486 పరుగులుచేసింది. దీనికి సమాధానముగా ఆంధ్ర ఇన్నింగ్సు ప్రారంభించి 59 పరుగులకు మాత్రమే అన్ని వికెట్లనూ కోల్పోయింది- అందుచేత వారికి "ఫాలోఆన్" కావల్సి వచ్చింది. రెండవ ఇన్నింగ్సులో కూడా ఆంధ్ర 28 పరుగులుమాత్రమే చేయగలిగింది- ఈ కారణముగా ఆంధ్ర ఘోరపరాజయానికి గురికావల్సి వచ్చింది.

హైదరాబాదు జట్టులోని నాగేశ్ 176 పరుగులు, జయంతీలాల్ 71 పరుగులు, అమృత్‌కుమార్ 56 పరుగులు, ఎస్- వి- పటేల్ 53 పరుగులు, హైదరాబాదు 58 పరుగులు, ఆసిఫ్ 30 పరుగులు సాధించారు.

మిథ్రా, లాల్‌లకు డబుల్స్ బిరుదం

పాట్నా, డిసెం 28

న్యూపాట్నా క్లబ్‌లో నిన్న జరిగిన బీహారు లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ డబుల్స్ ఫయినల్ మ్యాచ్‌లో హైదరాబాదు ఆటగాడు ఎస్. పి-మిత్రా ప్రముఖ భారతీయ ఆటగాడు ప్రేమ్‌జిత్ లాల్‌లు కలిసి సువసిద్ధ భారతీయ ఆటగాడు రామనాథన్ కృష్ణన్, మద్రాసు ఆటగాడు ఆర్. వెంకటేశన్‌లను 6-2, 2-6, 6-2 స్కోరుతో ఓడించారు.

సింగిల్స్‌ఫయినల్‌లో రామనాథన్ కృష్ణన్ ప్రేమ్‌జిత్ లాల్‌పై 8-6, 6-4, 6-4 స్కోరుతో గెలుపొందాడు.

అంతర కళాశాలల ఆటలపోటీలు

ప్రభాకర్, మక్బూల్‌లకు ఛాంపియన్ షిప్

హైదరాబాదు, డిసెం 28

ఇటీవల యిక్కడ జరిగిన అంతర కళాశాలల రెండవ ఆటల పోటీలలో, సికింద్రాబాదు కళాశాల విద్యార్థి వి. యస్. ప్రభాకర్, నిజాం కళాశాల విద్యార్థి మక్బూల్ అహమద్ తలా 15 పాయింట్లు పొంది ఛాంపియన్ షిప్‌ను పంచుకున్నారు. అంతర కళాశాల టోర్నమెంటు ఉపాధ్యక్షుడు శ్రీ అబ్దుల్ రహ్మాన్ బహుమాన పరీదానోత్సవానికి అధ్యక్షత వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. టోర్నమెంటు జనరల్ కార్యదర్శి శ్రీ కె. రంగారావు వందన సమర్పణచేశారు. ఆటల పోటీల ఫలితాలు ఈ విధముగా వున్నాయి:-

100 మీటర్లు: 1. వి. యస్. ప్రభాకర్ - సికింద్రాబాద్ కళాశాల- 2. వి- శ్రీనివాసరావు -కాంప్స్ కళాశాల-.

200 మీటర్లు: 1. వి. యస్. ప్రభాకర్, 2. వి. శ్రీనివాసరావు.

400 మీటర్లు: 1. వి. ఎస్. ప్రభాకర్, 2. రషీద్ -అన్వరుల్ ఉలూమ్-.

800 మీటర్లు: 1 మక్బూల్ అహమద్ - నిజాంకళాశాల-, 2. ప్రతాపరెడ్డి - నిజాం కళాశాల-.

5000 మీటర్లు: 1 మక్బూల్ అహమద్, 2. ప్రతాపరెడ్డి.

110 మీటర్ల హర్డిల్స్: 1. మీర్ ముస్తఫాఅలీ - నిజాం కళాశాల - 2. ఓంప్రకాశ్ - సికింద్రాబాదు కళాశాల - 4 + 100 మీటర్ల రిలే: 1. ఉస్మానియా కాంప్స్, 2. సికింద్రాబాదు కళాశాల, 4 + 400 మీటర్ల రిలే: 1 సికింద్రాబాదు కళాశాల, 2. నిజాం కళాశాల.

లాంగ్‌జంప్:- 1. విజయకుమార్ -సికింద్రాబాదు కళాశాల-, 2. ఇందర్ జీవన్ -సికింద్రాబాదు కళాశాల-

పోలోవాల్టు: 1. నారాయణ రావు - సికింద్రాబాదు కళాశాల-, 2. భగవాన్ - ఉస్మానియా యూనివర్సిటీ కాంప్స్-.

జావెలిన్: 1. డావిడ్ సైమన్-ఉస్మానియా యూనివర్సిటీ కాంప్స్- 2. యస్. దత్తా - సికింద్రాబాదు కళాశాల-.

ఆసియా మహిళల హాకీ టోర్నమెంటు

ఢిల్లీ, డిసెం 28

జనవరి 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు హాంగ్ కాంగ్‌లో జరిగే ఆసియా మహిళల తొలిహాకీ టోర్నమెంటులో ఇండియా, సిలోన్, జపాన్, హాంగ్ కాంగ్‌లు పాల్గొంటాయి-మలేషియా ఇంకా తన సమ్మతిని తెలియజేయలేదు.

హేమంతక్రీడోత్సవాలు

రాష్ట్ర బాలికల జట్టుకు అజాజ్ అహమద్ నాయకత్వం

హైదరాబాదు, డిసెం 28

పాట్నాలో నేటినుంచి జరుగనున్న పాఠశాలల జాతీయ హేమంత క్రీడోత్సవాలకు హాజరయ్యే ఆంధ్ర ప్రదేశ్ బాలికల జట్టుకు మజీదియా బాలికోన్నత పాఠశాల విద్యార్థిని అజాజ్ అహమద్ నాయకత్వం వహిస్తారు. మిగతా సభ్యురాండ్రు వీరు: రహమతున్నిసా బేగం, ఫౌజియా బేగం, రజియా సుల్తానా -మజీదియా-. కులిసా, నసీనా -మహబూబియా-, హేమలత స్వామి నాథన్ దిల్జాత్ మొయినుద్దీన్ అహమద్ - సెయింట్ జార్జి - బి. సరళాదేవి, పి. పుష్పాంజలి - నారాయణ గూడ - రజియా సుల్తానా - మజీదియా - .

ఆంధ్రప్రదేశ్ వ్యాయామ విద్య ఇన్‌స్ట్రక్టెస్ శ్రీమతి కొచ్చెర్ల బాలికల బాస్కెట్‌బాల్, వాలీబాల్, జిమ్నాస్టిక్సు, అథ్లెటిక్సు జట్లవెంట మేనేజరుగా వెళ్తారు.

క్యాంపస్ కళాశాలలకు బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్

హైదరాబాదు, డిసెం 28

ఇటీవల జరిగిన అంతర కళాశాలల బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ ఫయినల్ పోటీలో ఉస్మానియా కాంపస్ కళాశాలలు వివేకవర్ధని కళాశాలను 88-36 పాయింట్లతో ఓడించి తిరిగి ప్రథమ స్థానాన్ని పొందాయి. గతసంవత్సరంబాస్కెట్‌బాల్ ఛాంపియన్ షిప్‌ను సాయంకళాశాల గెలుచుకోవడము జరిగింది. ఆట ముగియడానికి 5 నిమిషాలు ముందువరకు కూడా జయాపజయాలను గురించిన సందిగ్ధత కొనసాగి మ్యాచ్ చాలా ఆసక్తికరముగా ముగిసింది. స్కోరు: ఉస్మానియా కాంపస్ కళాశాలలు 88 - ఆరిఫ్ 18-; వి- వి- కళాశాల 36 - యాదగిరి- 16-.

జాతీయ బాక్సింగ్ పోటీలు వాయిదా

కలకత్తా, డిసెం 28

జబ్బల్పూరులో ఫిబ్రవరి 4వ తేదీ నుంచి 7వ తేదీవరకు జరుగవలసి వున్న 11వ జాతీయ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు వాయిదా పడ్డట్లు, జనవరి 28వ తేదీ నుంచి 4 రోజులపాటు ఇవి జరుగగున్నట్లు భారత బాక్సింగ్ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ అశోక్ చటర్జీ ప్రకటించారు.

రెండవ టెస్టులో ఫ్రాన్సు ఓటమి

సంగ్రూరు, డిసెంబరు 28

మనదేశములో పర్యటిస్తున్న ఫ్రాన్సు హాకీ జట్టుకూ, భారతజట్టుకూ మధ్య ఇటీవల యిక్కడ జరిగిన రెండవ టెస్టుమ్యాచ్‌లో ఇండియా మొత్తం నాలుగు గోల్సుచేసి 3 గోల్స్ ఆధిక్యంతో గెలుపొందింది. మొదటి గోల్‌ను ఆట పూర్వార్థములో ఇండియా కొట్టింది. 22వ నిమిషములో లెఫ్ట్ ఔట్ టాప్సో దీనిని సాధించాడు- ఉత్తరార్థంలో ఇండియా ఆటగాళ్ళు విజృంభించారు.

ఫ్రాన్సు చేసిన గోల్‌ను ఇన్‌సైడ్ లెఫ్టు రిచర్డు చేశాడు. ఉత్తరార్థం 21వ నిమిషములో ఇది జరిగింది.

భారత జట్టులోలక్ష్మణ్, రామేంద్ర సింగ్, ధరమ్‌సింగ్, అజిత్‌పాల్ సింగ్, చరంజిత్‌సింగ్, అతా ఉల్లా ఖాన్, బల్బీరు, పీటరు, సత్‌పాల్ సింగ్, ఇజామురిహ్మాన్, టాప్సో పాల్గొన్నారు.

విజయవాడలో సహాయి పనివారలకు గృహవసతి

హైదరాబాదు, డిసెం 28

సహాయి పనివారల గృహవసతి స్కీమును అనుసరించి ఇండ్ల నిర్మించదానికై విజయవాడ మున్సిపాలిటీ రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి రు. 10 వేల ఋణాన్ని కోరింది. తక్కువ ఆదాయ గృహవసతి స్కీమును అనుసరించి వది ఇండ్ల నిర్మాణానికిగాను ఈ మున్సిపాలిటీ లక్ష రూపాయల అప్పునకు అప్లయి చేసింది.

వేములవాడలో వైద్యభవనములకు ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

వేములవాడ, డిసెంబరు 28

వేములవాడలో శ్రీరాజరాజేశ్వర దేవస్థానము పక్కమున నిర్మింపబడుచున్న వైద్యగృహభవనాలకు ముఖ్యమంత్రి కాసుబ్రహ్మానందరెడ్డి ఈమధ్య శంకుస్థాపనచేశారు. కమిటీ సంస్కృత పాఠశాల గ్రామ పంచాయతీల పక్షాన ముఖ్యమంత్రికి సన్మానపత్రములు సమర్పించబడినవి. వేదమంత్రముల పఠనానంతరం జరిగిన బహిరంగ సభకు న్యాయశాఖామాత్యులు గౌ. పి.వి. నరసింహారావుగారధ్యక్షత వహించిరి. శ్రీ వి.బి.రాజు మాట్లాడుతూ తిరుపతి దేవస్థానఆదాయముతో యూనివర్సిటీ నిర్వహింపబడుచున్నట్లే యావద్భారత దేశంలో కూడా దేవస్థానములద్వారా వచ్చే ఆదాయాన్ని సంఘ సంక్షేమ, విద్యా, వైద్య సౌకర్యాల కొరకు సద్వినియోగంచేయవలెనని అన్నారు. దేవాలయములలో పవిత్రతను కాపాడవలెననియు ముఖ్యముగా ఆరోగ్య సూత్రములను పాటించుచు పరిశుభ్రతను పెంపొందించవలెనన్నారు. వేములవాడలోయాత్రికులు స్నానంచేయు చెరువునీళ్ళు ఆరోగ్యానికి భంగకరమైనవిగాయున్నవని వాటిని పరిశుభ్రంగా యుంచువరకు స్నానములు చేయనీయవలదని అన్నారు. ప్రజలు మూఢాచారములను తొలగించుకొనవలెనన్నారు.

న్యాయశాఖామంత్రి గౌ. పి.వి. నరసింహారావు మాట్లాడుతూ ఈమధ్య అన్ని దేవాలయముల ఆదాయం 10 శాతం పెరుగుచున్నదనియు ప్రజలలో భక్తి పెరుగుచున్నదనియు మన సంస్కృతిలోనే పారమార్థిక దృష్టి, భక్తి, ఆధ్యాత్మికవిలువలకు ఆగ్రస్థానములున్నవనియు, భారతీయులు అణువులో బ్రహ్మాండమును దర్శించగలమని విశ్వసించుచున్నారనియు, మన సంస్కృతి, సిద్ధాంతాలకు విపరీతార్థాలు కల్పించి అనర్థాలకు దారితీసేటట్టు మన శాస్త్రాలను దర్శించకుండా వేదాలను, శాస్త్రాలను అర్థంతెలుసుకొని చదివి, నేటి దేశకాల పరిస్థితులకనుకూలముగా, అనుభవంతో సమన్వయించుకొని మన సంస్కృతికి మెరుగుపెట్టాలన్నారు. ఒకనాడు ఉపయుక్తమైన సిద్ధాంతం ఈనాడు శాకపోవచ్చునని అన్నారు. బౌద్ధ మతం వంటి మతాలు మన దేశంలో చాలా తక్కువ స్థాయిలో నిలచినవని అన్నారు.

ముఖ్యమంత్రి గౌ. బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ వేములవాడ యావద్భారతస్థాయికి చెందిన పుణ్యక్షేత్రమనియు, ఎంత మెటీరియలిస్టులైన మన సంస్కృతి ఆకర్షణలకు అతీతులుకారనియు, దేవాలయములలో పవిత్రమైన వాతావరణం ఏర్పడియుండవలెననియు అన్నారు. మనము పాపములు చేస్తూ ప్రాయశ్చిత్తముకొరకు దేవునికి డబ్బిస్తే దేవుడు అమ్ముడుపోయి క్షమించుతాడా? కాదు. కాని భక్తితో ప్రజలుసమర్పించే ధనము ప్రజాసంఘసంక్షేమములకై సద్వినియోగము చేయబడుట మన సంస్కృతిలో పరంపరగా వచ్చుచున్నదనియు తమ భావమును వ్యక్తపరచారు. శ్రీశైలదేవాలయ పునరుద్ధరణకయి 16 లక్షల విరాళములు వసూలయినవని భారతదేశంలో పుణ్యక్షేత్రాలున్న చోటే ప్రాజెక్టులు యూనివర్సిటీలుండుట విశేషమని, భద్రాచలంవద్ద కూడా 20-30 లోట్లు ధనం ఖర్చుపెట్టి ఏదో ఒక పెద్దపరిశ్రమ ఏర్పాటుచేయబడునని అలాగే సింహాచలం వద్ద కూడా చేయబడునని అన్నారు. అమెరికాలో కావలసినంత భాగ్యమున్నను సంతృప్తిలేదనియు ఒక విధమైన వైరాగ్యము, విసుగు వారిలో కలదనియు కాని భారతదేశం కోరికలను పెంచుకోకుండా తృప్తిపొంది ఆధ్యాత్మిక జీవితమలవరచుకొంటూ వస్తున్నదని కోరికలకు అంతూపొంతూ అంటూ వుండదనియు నిరాడంబరత్వంతో ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. ఐనా భౌతిక అవసరాలను తీర్చుకోవటానికి అందరూ ప్రయత్నించాలన్నారు సంస్కృత భాషను ప్రజలందరు అధ్యయనం చేయాలని అన్నారు.

శ్రీ కె. నరసింగరావు ఎం.ఎల్.ఎ వందన సమర్పణ చేశారు.

నగరంలో నేడు

ప్రొఫెసరు అంజన్ వ్రాసిన "నాడీ చలన రహస్యం" అను గ్రంథాన్ని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యకు కృతిసమర్పణోత్సవం సాయంత్రం ఆరు గంటలకు శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్రభాషా నిలయంలో జరుగుతుంది. శ్రీ దేవులపల్లి రామానుజారావు అధ్యక్షత వహిస్తారు. (శ్రీ) నిడదవోలు వెంకటరావు ప్రభృతులు ప్రసంగిస్తారు.

ప్రపంచ ముస్లిం కాంగ్రెసు సభలు

సోమాలి రాజధానిలో ప్రారంభం

మొగాదిషు, డిసెం 28

ప్రపంచ ముస్లిం కాంగ్రెసు ఆరవ సభలు సోమాలీ రాజధానిలో ప్రారంభమయినవి. దీనికి 40 దేశాలనుండి ప్రతినిధులు హాజరవుతున్నారు.

విశ్వజనీయ వర్గాలవనుసరించి ఈ తప్పు అభిప్రాయాలు ఈ సభలకు తమ ప్రతినిధుల పంపడంలేదట, ఆఫ్రికా, ఆసియా, మధ్య ప్రాచ్యంలోనిముస్లిం జనాభా మెజారిటీగాకల రాజ్యాలు ఈ సభలకు ప్రతినిధుల పంపినవి-

8 వ సంయుక్త వారం
సుబోధ్ ముఖర్జీ ప్రొడక్షన్స్:

ఏప్రిల్ ఫూల్

(ఈస్టుమన్ కలర్)

తా: సైరాబాను, విశ్వజిత్, జయంత్, సజ్జన్, బి.ఎస్. జోహార్.
నిర్మాత, దర్శకుడు: సుబోధ్ ముఖర్జీ.
సంగీతం: శంకర్ జైకిషన్.

అశోక్ - హైదరాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30

మినర్వా - సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.

అశోక్ టాకీస్ - నిజామాబాద్
—ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్.

నేటి రాత్రి
జాయ్ ఫిలిమ్స్:

వీర భీమ్‌సేన్



తా: దారాసింగ్, ముంతాజ్, అనితా గుహ, మహిపాల్, సాహు మోడక్, రణ్‌ధావా, కింగ్ కాంగ్, టైగర్ జోగేంద్రసింగ్, సౌదాగర్ సింగ్, తివారి, సుమిత్రాదేవి.
దర్శకత్వం: చంద్రకాంత్.
సంగీతం: సి.రామ్‌చంద్ర.

దిల్షాద్ హైదరాబాద్ — మనోహర్ సికింద్రాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30
మరియు మార్కండేయ వరంగల్
—మ్యూజికల్ ఫిలిమ్స్ రిలీజ్.

7 షాపులతో ఇల్లు

మలక్‌పేట ఆంధ్రాకాలనీ ప్రక్కన మెయిన్ రోడ్‌పైన నిర్మాణంలో వున్న వాటిని స్వాధీనంతో 8-1-65 ఆదివారం ఉ॥ 10-0 గం. వేలం వేయబడును.

ఆంధ్రప్రదేశ్ ఆక్షనీర్స్
ఇసామియాబజార్,
ఫోన్: 41670
B. A. P.

ప్రకటన

దిగువ సమాచారించిన పేర్ల ప్రకారం సంఘములుగా ఏర్పాటు కై కై సెన్సు మంజూరీకి దిగువ కంపెనీలు ప్రతిది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు దరఖాస్తు చేయబడియున్నదని 1956 కంపెనీల చట్టం 25వ సెక్షన్ ప్రకారం ఇందుమూలమున తెల్పనైనది.

1. మంకమ్మతోట బిల్డింగ్ మెటీరియల్ అసోసియేషన్ మంకమ్మతోట కరీంనగర్, చీఫ్ ప్రొమోటర్: బి. బాలయ్య.

2. లింగంపల్లి నవనిర్మాణ సమితి 3-4,226/B లింగంపల్లి హైదరాబాద్, చీఫ్ ప్రొమోటర్ ఎమ్ ఆర్ వాత్.

అట్టిపాటి పేరుకు "లిమిటెడ్" అనే పదం చేర్చకుండా పరిమితమైన బాధ్యతతో కంపెనీగా రిజిష్టర్ చేయుట.

పై కంపెనీల ముఖ్యోద్దేశములు దిగువ సమాచారించబడినవి.

i) ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ పటిష్టమైన ఆర్థికత్వం మరియు ఎక్కువ సంఖ్యలో సౌలభ్యముల కల్పించుటకు సహాయతకొరకు సమాజాభివృద్ధికరముల కల్పనోద్దేశములకై ఆయా ప్రాంతములో ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ ప్రచారముపైన ప్రత్యేక శ్రద్ధతో సర్వోదయ ఉద్దేశముల ప్రచారం.

ii) ప్రతిపాదితమైన కంపెనీల మెమోరాండం కాపీ, ఆసోసియేషన్ ఆర్టికల్స్‌ను పైన ఇవ్వబడిన అడ్రసులవద్ద చూడవచ్చును.

iii) కావున పై కంపెనీలు పెట్టిన దరఖాస్తులకు ఎవరికైన ఫరం, కంపెనీ లేక కార్పొరేషన్‌కు ఏ విధమైన అభ్యంతరములు వుండేయెడల అట్టి వాటిని యీ నోటీసు ప్రకటన తేదీ నుండి 30 రోజులలోపున ప్రభుత్వానికి ఉత్తరంద్వారా డివ్యూటి సెక్రెటరీ గవర్నమెంట్ ఇండస్ట్రీస్ శాఖ, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్‌కు అడ్రసుచేస్తూ వ్రాయవలెననికూడా తెల్పనైనది.

ఈ ప్రకటన 1964 డిశంబర్ 28వ తేదీన జారీ చేయబడినది.

టెండర్ నోటీసు

మక్కర్‌నగర్‌లోని మా ఫ్యాక్టరీనుండి, హైదరాబాద్, అజమాబాద్‌లోని సిఫా కన్జ్యూమర్ ఫ్యాక్టరీ 15-1-1965 నుండి 31-12-1965 వరకు, నెలకు 900 చక్కెర బస్తాల రవాణా కొరకు టెండర్లు కోరబడుచున్నవి. కొటేషను ప్రతి బస్తాలో 100 కిలోగ్రాముల తూనిక చక్కెర వుండే పద్ధతిపై వుండవలెను. టెండరుదార్లు తమ స్వంతముగా వున్న లారీల సంఖ్య పేర్కొనవలెను. ఏ కారణము చూపక ఏ టెండరయినా పూర్తిగా కాని కొంత భాగంగాకాని అంగీకరించుట లేక నిరాకరించుటకు మేనేజిమెంటుకు హక్కుగలదు. మరియు కొటేషన్లు తీసుకొన్న తర్వాత టెండర్ చార్జలతో సంప్రదింపులుకూడా చేయుటకు హక్కుగలదు.

కొటేషన్లు యీ కార్యాలయంలో 8-1-1965 శుక్రవారం కోరబడిన పైకం రు. 200/- లతో అందజేయవలెను.

గెలుపొందిన టెండర్‌దారుకు 25,000/- సెక్యూరిటీతో అవసరమైన అగ్రిమెంటువాని యివ్వవలెను.

సేల్స్ ఆఫీసర్
నిజాం షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.

ఫతేమైదాన్ రోడ్,
హైదరాబాద్ ఆం-ప.

శివ మహత్తర వారం
రంగ్‌లోక్స్ పౌరాణిక చిత్రం:

సంత్ జ్ఞానేశ్వర్ (హిందీ)

తా: సుధీర్‌కుమార్ బాబులు, సురేఖ, సులోచన, పాపుమోదక్.

రాయల్ - హైదరాబాద్
రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30. —విజయ రిలీజ్.

1-1-1965 ఉదయం 11 గం॥ విడుదల

దీపక్ - హైదరాబాద్
అలంకార్ - సికింద్రాబాద్
శ్రీనివాస్ - వరంగల్

జనవరి 1 శుక్రవారంనుండి 3 ఆదివారంవరకు ప్రతిరోజు 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30

అడ్వాన్సు బుకింగ్

దీపక్ (హైదరాబాద్) లో ఉ॥ 11-00 గం॥ నుండి మ॥ 1-00 వరకు
అలంకార్ (సికింద్రాబాద్) లో ఆటల సమయములలో మాత్రమే.

సికింద్రాబాద్ లయన్స్ క్లబ్ కార్యక్రమాల సర్వీసు సహాయార్థం దీపక్ మహల్ హైదరాబాద్‌లో
31-12-64 రాత్రి 9-15 కు. ప్రత్యేక ప్రదర్శనం.

Edited Printed and Published by N. Narotham Reddy M. A.
for the Golkonda Publication Ltd, Golkonda Printing Press
Hyderabad- (A. P.)